ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 30, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- V నంబరు --5

శక సంవత్సరము - 1929, చైత్రం - 9

**FRIDAY, THE 30th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- V No. - 5**

**9 - Chaitra, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( తొమ్మిదవ సమావేశము : ఇరవై తొమ్మిదవ రోజు )

శుక్రవారము, మార్చి **30, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. సభా కార్యక్రమము

   ఒ.బి.సి. రిజర్వేషన్స్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)
4. ప్రకటన
5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
6. సమితుల నివేదికల సమర్పణ
   1. మహిళా శిశు సంక్షేమ సమితి నివేదిక సమర్పణ
   2. అనుసూచిత వర్గముల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ
   3. వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ
7. ప్రభుత్వ తీర్మానములు

   ఒ.బి.సి. రిజర్వేషన్ మరియు ముస్లిం రిజర్వేషన్ గురించి

8. వివరణ

   పసుపు రైతులకు గిట్టుబాటు ధరను గురించి

9. ప్రభుత్వ బిల్లు

   2007, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

   (2007/ఎల్.ఎ.బిల్లు నెం.8 ) (ఆమోదించబడినది)

10. 12వ శాసనసభ 9వ సమావేశపు గణాంక వివరముల పట్టిక


-----------

## సభాకార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : I have received Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri Y. Ramakrishnudu Garu and others regarding the suggestions to be made to the Central Government to overcome the legal impediments in implementation of OBC reservations in educational institutions of the Central Government is disallowed.
2. Adjournment Motion given notice of by Dr. G.Vijaya Rama Rao Garu and others regarding the need to take up Krishna Water Supply Scheme Phase-III on war footing to meet the needs of twin cities is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the alleged lathi charge on the grama sevaks peacefully agitating for their demands is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the alleged indiscriminate allotment of Government lands to influential persons without taking steps to take back the illegally alienated assigned lands is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the need to take up Krishna Water Supply Scheme Phase-III on war footing to meet the needs of twin cities is disallowed.
6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the hardship of the common people due to reduction of kerosene quota is disallowed and the last
7. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need to adopt a Resolution for implementing the OBC reservations is disallowed.

( టిడిపి, సిపి ఐ, సిపిఎం, బిజెపి , టిఆర్ఎస్ శాసనసభ్యులంతా తమస్థానాల నుండి లేచి నిలబడ్డారు )

Today is the last day for this Session. I request the Members to ensure that the listed agenda is at least completed. So, we will take up the question hour. Question No.7429 has been withdrawn at the request of the Member.

డా . జి . విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్ , కృష్ణాజలాల తరలింపు హైదరాబాద్ నగరానికి మూడవ ఫేజు ఇంకా రాలేదు . గ్రేటర్ హైదరాబాద్ కాబోతుంది . నగరంలో నీళ్లు కావాలంటే మూడవ దశ నీళ్లు తరలింపు కార్యక్రమం ప్రభుత్వం తక్షణమే చేపట్టాల్సి ఉంది . కృష్ణా జలాల తరలింపు విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయడంలో ఆంతర్యం ఏమిటి ?

MR. SPEAKER : Well, you have come up with some suggestions. Some of the notices of the Adjournment Motions can be taken up in the Appropriation itself. You can make some suggestions while speaking on the Appropriation Bill and the other Adjournment Motions, some of them are already listed in the agenda.

(INTERRUPTIONS)

Whatever time saved now is the time gained for discussion. You can use it for discussion. Or else, you will be losing time. సభాసమయం కోల్పోతారు .

( బిజెపి గౌరవసభ్యుడు శ్రీ జి . కిషన్ రెడ్డి ' తగ్గించిన కిరోసిన్ కోటా పెంచండి . అడిగిన వెంటనే వంటగ్యాసు ఇవ్వండి ' అన్న ప్లకార్డు ప్రదర్శించసాగారు )

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు ' ఒబిసి రిజర్వేషన్ ఇవ్వండి . ఎన్నికల హామీలు నిలబెట్టండి ' ' ఒబిసి రిజర్వేషన్ యధాతథంగా ఇవ్వండి ' అన్న ప్లకార్డు ప్రదర్శించసాగారు )

డా . జి . విజయ రామారావు : మంచినీటి కొరత ఉంది . గమనించండి .

MR. SPEAKER : Today, we have the Appropriation Bill. What I feel appropriate is that the appropriate timing to raise this matter would be while speaking on the Appropriation Bill. You have the option. Kindly avail that.

శ్రీ జి . కిషన్ రెడ్డి (హిమాయత్ నగర్) : కాంగ్రెస్ ప్రభుత్వంలో వంటగ్యాస్ లేదు . కిరోసిన్ లేదు . వంట చెరకు కూడా లేదు సార్ .

శ్రీ చాడ వెంకట రెడ్డి : ల్యాండ్ ఇస్యూమీద చెప్పమనండి సార్ . నా ఎడ్జర్నమెంట్ మోషన్ దయచేసి ఎలౌచేయండి . ఇది చాలా ఇంపార్టెంట్ సార్ .

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి ఒకసారి ఎజెండా చూడండి . ఏమేమి ఉన్నాయనేది చూడండి . అని అంశాలను మళ్లీ ఎడ్జర్నమెంట్ మోషన్‌లో లేవనెత్తితే ఎట్లా ? రామకృష్ణుడుగారు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌కు సంబంధించి అప్రాప్రియేషన్ బిల్‌లో రెయిజ్ చేయండి . It is there in the agenda.

శ్రీ వై . రామకృష్ణుడు (తుని) : స్టేట్‌మెంట్ ఇవ్వమనండి .

మిస్టర్ స్పీకర్ : దయచేసి అందరూ మీ స్థానాలలో కూర్చోండి . నరసింహా రెడ్డిగారూ, మీరు మీ సీట్లలోకి వెళ్లండి .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ఒబిసి రిజర్వేషన్‌కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రయత్నం చేసి తీసుకుని రావడం జరిగింది . సుప్రీంకోర్టులో తీర్పు నిన్న వెలువడినట్లు, పత్రికలలో, టివి ఛానల్‌లో బ్రీఫ్‌గా చూస్తున్నాము . గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఉన్న హ్యూమన్ రిసోర్సెస్ మినిస్టరు చెప్పింది, నిర్ధారణ చేయకుండా ఎలా చేశారు అన్నారు తప్ప , రిజరేషన్ తప్పుకాదు అనేది స్పురిస్తుంది . రిజర్వేషన్‌ను తప్పు పట్టలే దు అనేది స్పురిస్తుంది . మేము స్టడీ చేస్తున్నాము అనే మాట చెప్పారు . రాష్ట్రప్రభుత్వం కూడా రిజర్వేషన్‌కు కట్టుబడి ఉంది . ఇందులో భిన్నాభిప్రాయం లేదు .

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా జరుగుతున్న ప్రయత్నంలో రాష్ట్రప్రభుత్వం కూడా తనకు చేతనైన ప్రెషర్ భారతప్రభుత్వం మీద పెట్టి బిసి రిజర్వేషన్ కంటిన్యూ అయ్యేట్లు, న్యాయం జరిగేట్లుగా .........

( అంతరాయం )

శ్రీ టి . దేవేందర్ గౌడ్ (మేడ్చల్) ః ఒక తీర్మానం పెట్టండి సార్ . ఆ విధంగా మీరు డైరెక్షన్ ఇవ్వండి . ఇంపార్టెంట్ ఇష్యూ. దేశవ్యాప్తంగా ఉన్న ఇంపార్టెంట్ ఇష్యూ . : Sir, we will give one suggestion. It is an important issue. What we can do also, we can suggest.

(INTERRUPTIONS)

MR. SPEAKER : Let the Hon'ble Minister complete. In the Appropriation Bill, you can put forward your demands. The scope of the discussion is available in the Appropriation. I have called the Minister for Legislative Affairs.

శ్రీ కె . రోశయ్య ః సార్, ఎడ్జర్నమెంట్ మోషన్‌కు నేను జవాబు చెప్పేదానికి కానీ, డిస్కషన్ హెజిటేట్ చేయడం కానీ కానేకాదు . ఇష్యూకు ఉన్న ఇంపార్టెన్స్ ద్వారా గవర్నమెంట్ నుండి ఇంటర్‌వీన్ అయి చెప్పేది ఏమిటంటే అందరి అభిప్రాయం ఒకటే . భారతప్రభుత్వం మీద ప్రెషర్ ఇద్దాము . దానిలో ఉన్న యాస్పెక్ట్స్ ఏమిటో, మేము కూడా తీర్పు పూర్తిపాఠం తెప్పించుకుని చదివి రాష్ట్రప్రభుత్వం నుండి చేయాల్సినది తప్పకుండా చేస్తాము .

శ్రీ వై . రామకృష్ణుడు ః అధ్యక్షా, జడ్జిమెంట్ తెప్పించుకుని చూచి చెబుతామని మంత్రిగారు చెప్పారు . మేము శాసనసభలో అడిగేది, ఇది 50 శాతం పైగా ఉన్న జనాభాకు సంబంధించిన ఇష్యూ . ఇండిపెండెన్స్ వచ్చిన దగ్గర నుండి రిజర్వేషన్ పాలసీ అన్ని చోట్ల, అన్ని రాష్ట్రాలలో , కేంద్రంలో ఉన్న ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అమలవుతుంది . మన రాష్ట్రంలో ఉండే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ లో రిజర్వేషన్ పాలసీ అమలు అవుతుంది . మన దగ్గర సెన్సెస్ లేదు . 1931 సెన్సెస్ కాకుండా కొత్తగా పాప్యులేషన్ స్టాటిస్టిక్స్ రావాలి . వస్తేనే అమలుచేయాలి అంటే ఆగష్టుకు పోస్ట్ చేశారు . ఈ సంవత్సరం ఒబిసి స్టూడెంట్స్‌కు హయ్యర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో అవకాశం లేకుండా పోయే పరిస్థితి ఉంది . అందువలన మేము రిక్వెస్ట్ చేసేది, ఇది చాలా డేంజరస్ ఇంటెరిం ఆర్డరు . దీనివలన ఒబిసి స్టూడెంట్స్ చాలా నష్టపోయే ప్రమాదం ఉంది . దీనిని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది . శాసనసభ్యులందరూ స్పందించాల్సిన అవసరం ఉంది. పార్లమెంటు కూడా స్పందించాల్సిన అవసరం ఉంది . 2006 లో కేంద్రప్రభుత్వం చట్టం చేశారు . అందులో లోపాలు ఉండడం వలన సుప్రీంకోర్టుకు అవకాశం వచ్చింది . ఈ శాసనసభ పక్షాన ఒక రిజల్యూషన్ పాస్‌చేసి శాసనసభ అభిప్రాయం యునానిమస్‌గా రిజల్యూషన్ ద్వారా కేంద్రప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు తెలియపరచాల్సిన బాధ్యత ఉంది . వెంటనే రిజల్యూషన్ ప్రవేశపెట్టాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోరుతున్నది .

ఉ.8.40

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, తమకు కూడా తెలుసు, ఇది కేవలం ఒక ఇన్‌టెరిమ్ ఆర్డర్, ఫైనల్ జడ్జిమెంట్ కాదు. కేసును ఆగస్టు తర్డ్ వీక్‌కు పోస్ట్ చేసినట్లుగా రామకృష్ణుడు గారికి కూడా తెలుసు. సుప్రీం కోర్టు ఫైనల్

తీర్పు లేకుండానే ఇక్కడ తీర్మానం చేద్దాము, అందువల్ల బలం వస్తుందని కాని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేసిన చట్టంలో లోపాలు వున్నాయని కాదు. ఇది వరకటి కేసులలో కూడా ప్రభుత్వం తరపున కేసులు వీగిపోతే చట్టాన్ని కావాలని తప్పుగా చేసినట్లా ? ఇదేదో తప్పు పట్టాలని కాదు. చిత్తశుద్ధితో ప్రయత్నం సాగింది, ఆ చిత్తశుద్ధినే కొనసాగిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వంతో కూడా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడి, మనకు వున్న పలుకుబడిని ఉపయోగించి, ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టులో అంత ఆలస్యం లేకుండా వెంటనే కేసును తీసుకోవడానికి, న్యాయపరంగా ఎటువంటి చర్యలు వున్నాయో, ఆ ప్రకారంగా తీసుకోవడానికి ప్రయత్నం చేద్దాము. అందువల్ల దానికి ప్రత్యేకమైన తీర్మానం అక్కర లేదు, సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను రానివ్వండి.

( ప్రతిపక్ష సభ్యులందరి నుండీ తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : All the issues you have raised, you can take it up while speaking on the Appropriation.

( తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

MR. SPEAKER : On the Adjournment Motion, you cannot convert it into a discussion. How can we take it up in the Adjournment Motion? On Krishna Waters, Owaisi Sahab and Vijaya Rama Rao Garu, you can take it up in the Appropriation. You see, going by the importance of it, the Minister has made a mention of it. అంతేకాని చర్చలో మెన్షన్ చేసింది కాదు. The matter is an area which you cannot discuss here. But at the same time, the Minister has said that all necessary steps will be taken. If you have anything else, please take it up in the Appropriation Bill.

( శ్రీ కొమిరెడ్డి రాములుచే అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Krishna Water Phase III should be brought to Hyderabad.

మిస్టర్ స్పీకర్: రాములు గారూ మీరు చెప్పదలచుకున్నది అప్రాప్రియేషన్ బిల్ మీద జరిగే చర్చ సమయంలో మాట్లాడండి, ఇక్కడ కాదు. On Krishna waters, Owaisi Sahab, you can take it up in the Appropriation Bill. నరసింహయ్య గారూ మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ డిజ్ అలౌ అయింది. There is no need for any information on it. I cannot have discussion.

శ్రీ చాడా వెంకటరెడ్డి : సర్, తెలుగుదేశం వారి అభిప్రాయం తీసుకున్నారు, మరి మా అభిప్రాయం కూడా తీసుకోవాలి కదా.

SRI AKBARUDDIN OWAISI : Opposition means these two Sir. We are not coming.

( తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు వాయిదా తీర్మానాన్ని 5, 6 అంశాల మీద ఇచ్చారు. వాటిని డిజలౌ చేయడం జరిగింది. ఆ అంశాలను మీరు అప్రాప్రియేషన్ బిల్ మీద జరిగే చర్చలో మాట్లాడవచ్చు. That is why I do not allow any Minister also to react on the Adjournment Motion.

( తిరిగి అంతరాయం )

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) ః సర్, తెలుగుదేశం పార్టీకి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన తరువాత మాకు మాత్రం ఎందుకు ఇవ్వరు ? ఇది చాలా అన్యాయం.

మిస్టర్ స్పీకర్ ః మీరు అప్రాప్రియేషన్ బిల్ మీద మాట్లాడే సమయంలో మీ మీ డిమాండ్స్‌ను పెట్టండి. That can be taken up. On this, he has already made his stand clear.

( తిరిగి అంతరాయం )

ఈ రోజు లాస్ట్ డే. ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్ మీద మాట్లాడే సమయంలో definitely, you can express your views. It will be allowed. మీరు మాట్లాడే సమయంలో , you can put forward your views.

( తిరిగి అంతరాయం )

డెఫినెట్‌గా మాట్లాడండి, మీ డిమాండ్స్ ఏమున్నాయో వాటిని మీరు తప్పనిసరిగా మూవ్ చేయండి.

( తిరిగి తీవ్ర అంతరాయం )

But not like this. It cannot be done like this. You please go back to your seats.

( తిరిగి తీవ్ర అంతరాయం )

I cannot allow on that. మీకు తెలుసు, ఫస్ట్ అవర్ క్వశ్చన్ అవర్ వుంటుంది. మీరు ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను డిజ్ అలౌ చేయడం జరిగింది. ఆ అంశాన్ని లేవనెత్తే అవకాశం మీకు అప్రాప్రియేషన్ బిల్ మీద మాట్లాడే సమయంలో వస్తుంది. మీరు ఈ విధంగా వస్తే సాధ్యం కాదు.

( ప్రతిపక్ష సభ్యులందరిచే తిరిగి తీవ్ర అంతరాయం )

మీరు మాట్లాడే అవకాశం వచ్చినపుడు చెప్పండి. మీకు ఒక అవకాశం వున్నపుడు ఆ అంశాన్ని లేవనెత్తి చర్చించండి.

( తిరిగి అంతరాయం )

Please go back to your seats. After the question hour, immediately we will take it up. I will complete the question hour and we can take it up. You kindly go back to your seats. I cannot allow like this. First hour is meant for question hour. When the Adjournment Motions are disallowed, it is not possible. Please go back. You can put forward your views while speaking on the Appropriation Bill. Now, I request the Members to go back to their seats.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 8.47 a.m. for fifteen minutes.)

( విరామానంతరం శాసనసభ తిరిగి 9 . 15 లకు ప్రారంభమయింది )

( గౌరవ శాసనసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

**సభా కార్యక్రమము**

**ఒ.బి.సి. రిజర్వేషన్ గురించి**

MR. SPEAKER : Krishna water issue and other issues……..

(Interruptions)

( టిడిపి, సిపి ఐ, సిపిఎం, టిఆర్ఎస్, బిజెపి శాసన సభ్యులు తమ స్థానాల నుండి లేచి నిలబడి ' తీర్మానం చేయండి ' అని అనసాగారు )

MR. SPEAKER : After Question Hour please. One minute. Vijayarama Rao garu, Owaisi saab, your matter as suggested ealier……. Now we are coming up with the Appropriation Bill. You kindly raise the matter, put forward your demands in the Appropriation Bill. One minute. You please go back to your seats.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిన్న సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇంటెరం ఆర్డరుగా వచ్చింది . అది అందరియొక్క మనోభావనలను కొంత ఆందోళనకు గురి చేసింది . అందరి మనోభావాలు ఈ విషయంలో దాదాపుగా ఒకేవిధంగా ఉన్నాయి . కానీ, రిజల్యూషన్ పాస్ చేయడం అనేది సుప్రీంకోర్టు ఇంటెరం జడ్జిమెంట్‌కు డిఫరెంట్‌గా , తేడాగా రిజల్యూషన్ పాస్ చేయడం న్యాయపరంగా ఏ మేరకు అవునో కాదో అనే విషయంలో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి . దానిని దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా ఈ అంశాన్ని వెసులుబాటులోకి తేవాలనే విషయం న్యాయ కోవిదులతో చర్చించి ఏ విధంగా చేయాలంటే, ఆ విధంగా చేయవచ్చు కానీ, రేపు అఖిలపక్షం ఢిల్లీ వెళుతున్నాము కాబట్టి , రేపు సాయంత్రం ప్రధానమంత్రిగారిని కలిసే కార్యక్రమం ఉంది కాబట్టి వారి దృష్టికి బాబ్లీ విషయంతో పాటు, ఈ విషయం కూడా దృష్టికి తీసుకుని వచ్చి, ఏ విధమైన కార్యక్రమాలు చేయాలనే విషయాన్ని తప్పకుండా ఆలోచన చేసి ఒక పద్ధతికి వస్తాము . బేసిక్‌గా అందరి అభిప్రాయాలు, ఈ విషయంలో ఏ మాత్రం తేడా లేకుండా ఒకేవిధంగా ఉన్నాయి . సుప్రీంకోర్టు ఇంటెరం జడ్జిమెంటుకు భిన్నంగా వచ్చేట్లు రిజల్యూషన్ పాస్ చేయడం సరైన పద్ధతి అవునా కాదా అనే పద్ధతిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి కాబట్టి దాని జోలికి పోకుండా రేపు ఢిల్లీ వెళుతున్నాము కాబట్టి ముందు ప్రధానమంత్రిగారి దృష్టికి తెచ్చి, తరువాత ఏ విధమెన కార్యక్రమాలు చేయాలో ఆ విధంగా చేసి పూర్తిచేద్దాము .

ఉ.9.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :- అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయంపై , సుప్రీం కోర్టు చెప్పిన విషయంపైన మనమేదో వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. ఈ రోజు, సుప్రీం కోర్టు తీసుకొన్న నిర్ణయంపట్ల, మరలా ఒకసారి సమీక్ష చేయాలని అప్పీల్ చెప్తే లీగల్‌గా కూడా తప్పు కాదు. రెండవది, అసమానతలు ఉన్నట్లు అందరం ఒప్పుకొంటున్నాము. ఈ అసమానతలు ఉన్నంతవరకు తప్పకుండా రిజర్వేషన్స్ ఉండాలి. కేంద్ర ప్రభుత్వం కూడా దీని విషయంలో మాట్లాడే పరిస్థితి వచ్చింది. కొన్ని

చోట్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చేస్తున్నాయి. సుప్రీం కోర్టుకి మన ఆవేదనను, ఆలోచనను తెలియజేస్తే బాగుంటుందన్నది నా అభిప్రాయం. దీని కంటే ముఖ్యమైన సబ్జక్టు మరొకటి ఉండదు. అందరం కలిసి అన్ అఫీషియల్‌గా ప్రధాన మంత్రి గారితో చెపితే చెప్పవచ్చు. అన్ని రాజకీయ పార్టీలు ఢిల్లీలో అడుగుతున్నాయి. వారు కాడా చెపుతారు. ఈ విషయంపై మన శాసన సభలో చర్చించి, మనందరం ఒకసారి మాట్లాడి, తీర్మానం చేస్తే దానికి వెయిటేజ్ వస్తుంది. ముఖ్యమంత్రి గారు లీడ్ తీసుకోవాలని కోరుతున్నాను. దీంట్లో రాజకీయాలు లేవు. సమాజిక న్యాయం జరగాలన్నదే మన అందరి ఆందోళన. ఎవరికైతే సమాజికంగా అన్యాయం జరుగుతోందో, వారి ఆవేదన సుప్రీం కోర్టుకి తెలియజేయాల్సి ఆవశ్యకత మనపై ఉంది. దీని కంటే ముఖ్యమైన సమస్య మరొకటి లేదని నేను మరో మారు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు, హౌజ్‌ని అడ్జర్న్ చేసి, అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద మీరు ఈ అంశాన్ని అడ్మిట్ చేసి, చర్చిస్తే, ఆ చర్చకు ప్రాధాన్యత, ఫోకస్ వస్తుంది. ఆ విధంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇంటీరియం జడ్జిమెంటైనా కూడా, ఈ సంవత్సరం అడ్మిషన్స్ ఉండవు. ఆగస్టులో మళ్లీ కూర్చొంటారు. కాబట్టి one year admissions పోయే పరిస్థితి వస్తుంది. ఈ విషయాన్ని మనందరం సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద అడ్మిట్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆ విధంగా చేస్తే ప్రాముఖ్యత వస్తుంది. మన వ్యూస్‌ని కూడా కోర్టు పరిగణలోకి తీసుకొనే అవకాశం వస్తుంది. దీనికి స్పందించాల్సిందిగా ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-అధ్యక్షా, సుప్రీం కోర్టు ఇచ్చిన ఇంటీరియం జడ్జిమెంట్ విషయాన్ని ఈ రోజు వార్తా పత్రికల్లో మనందరం చూశాము. ఇంటీరియం జడ్జిమెంట్ పూర్తి టెక్స్టు మన దగ్గర లేదు. ఆ టెక్స్టుని చూసిన తరువాత, న్యాయ పరంగా తగు విధంగా స్టడీ చేయించి, నాయ కోవిదులు పరిశీలించిన తరువాత, సంబంధిత విషయంలో ఏమి చేయాలన్న నిర్ణయం చేస్తే బాగుంటుంది. సుప్రీం కోర్టు ఇంటీరియం జడ్జిమెంట్‌కి వ్యతిరేకంగా, సుప్రీం కోర్టు ఇంటీరియం రిపోర్టుని ప్రభావితం చేసేట్లు, ఫైనల్ జడ్జిమెంట్ ప్రభావితం చేసేట్లు, ఇక్కడ మాట్లాడడం సరైన విషయం ఔతుందా, కాదా అన్న విషయానికి నేను పోదలచుకోలేదు. Let us get it legally examined before we take any action. రెండు మూడు రోజుల్లో విషయాలన్నీ తెలుస్తాయి. కేవలం యు.పి.ఏ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంలో యు..పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి రిజర్వేషన్స్ ఇప్పించాలని చర్యలు చేపట్టినది. ఈ విషయాన్ని సభ్యులు గుర్తు పెట్టుకోవాలి. దీనిని రాజకీయం చేయదలచుకోలేదు. ఈ కార్యక్రమాన్ని చేయాలని యు.పి.ఏ. ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉంది. రేపు మనం ప్రధాన మంత్రిగారి దగ్గరకు ఎటూ వెళుతున్నాము. వారితో మాట్లాడి, న్యాయం పరంగా ఇబ్బందుల్లో, చిక్కుల్లో పడకుండా, ఏ విధమైన కార్యక్రమాలు చేయాలో ఆలోచించి చేద్దాం. One-upmanship దీంట్లో అక్కర లేదు. It is the UPA Government, which is trying to implement and which is doing it for the past two years. ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి. దాని గురించి కూడా దృష్టిలో పెట్టుకొండి. Let us not do something rash. ఏదైనా చిన్న పొరపాటు... Supreme Court is supposed to be the highest legal body under the Constitution in this country. అటువంటప్పుడు, ఇంటీరియం జడ్జిమెంట్ ఇచ్చినప్పుడు, జడ్జిమెంట్ ప్రతిని చూడకుండా, జడ్జిమెంట్ చదవకుండా, why should we take a decision in a rash manner? పేపర్స్‌లో వచ్చిన దానిని బట్టి మనం మాట్లాడే కార్యక్రమాలు చేసే కంటే, ఒక రెండు, మూడు రోజుల్లో తేడాలు ఏమీ రావు కదా. రెండు మూడు రోజులు ఆలోచన చేద్దాం. విషయాలు చూద్దాం. Let us do whatever we have to do in proper way అనేది కోరుతున్నాను.

MR. SPEAKER : Now the matter is, there are two issues here. One is, there is no second opinion as far as the reservation aspect is concerned. There is unanimity from all quarters. That aspect is well taken. Now the question comes on the resolution to be passed or not. We want the resolution. So the matter pertains to resolution. The House passing a resolution on a matter which is before the Apex Court, is the matter before us. So, we have to examine both the aspects. As far as the first aspect is concerned, there is unanimity. But the question comes on the limitation what we have. This aspect has to be examined. I will examine and we can subsequently take it up. After examining legal implications and other aspects and also the purview of it i.e., to what extent we can go we will definitely take it up

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, మనం సుప్రీం కోర్టుకి వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. ఈ సమస్యపైన......

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మీకు ఇంట్రస్ట్ లేకపోతే చెప్పండి. మీరు ఎదురుదాడి చేయడం ఎందుకండీ . సీరియస్ అంశంపై కూడా ఈ విధంగా మీరు మాట్లాడతారు. ఎమిటి అది? లేకపోతే వారిని చెప్పమనండి. నేను కూర్చుంటాను. ఇంత క్యాజువల్ అప్రోచ్ అయితే ఎట్లా.

MR. SPEAKER : Let us not divert the issue please..

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- తమిళనాడు ప్రభుత్వం బంద్‌కి పిలుపు ఇచ్చింది. కనీసం ఇక్కడ శాసనసభలో చర్చకు కూడా ప్రభుత్వం ముందుకురాకపోతే ఎట్లా? మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. నేను కూర్చొంటాను. What is this?

(అంతరాయం)

MR. SPEAKER : Let us not get the subject diverted. The matter is very clear. ఈ ఇష్యూ అడ్జర్న్ మెంట్ మోషన్‌లో వచ్చింది....... Now you please sit down. One minute. The matter has come in the form of Adjournment motion.......

(Interruptions)

డా. జి. విజయరామారావు :- అధ్యక్షా, మీరు ఒకే వైపు నుండి అభిప్రాయం సేకరించారు. మాకూ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- విజయరామారావు గారు మీకూ అవకాశం ఇస్తాను. Before you speak...... I am just trying to enlighten what is before the House. దీనిపై మీరు స్పందించండని చెపుతున్నాను. It is not between here and there. I am only trying to tell you that there are 2 aspects before the House. On one aspect there is unanimity. There is no second opinion on it. But the matter before the House is whether we can take up the issue, which is subjudice in nature. Let me examine that and then I will enlighten the Members about practices, procedures and precedence. I am not trying to stop you all.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ రోజు ఈ ఇంటీరియం జడ్జిమెంట్ పైన, ఎదైతే స్టే వచ్చిందో దీనిపైన దేశమంతా ఆందోళన ఉంది.. తమిళనాడు ప్రభుత్వం ఈ అంశంపై ఎకంగా బంద్ కాల్ ఇచ్చింది. మనం శాసనసభ సమావేశాలను నిర్వహించుకొంటున్నాం. జడ్జిమెంట్స్‌పైన అసెంబ్లీలో చర్చించవద్దన్నది ఎక్కడా లేదు. మనం మోటీవ్స్ అట్రిబ్యూట్ చేయరాదు కానీ, జడ్జిమెంట్‌పై చర్చించే అవకాశం ఉంది. కోర్టుకి అప్పీల్ చేసే అవకాశాలు ఉన్నాయి. కేంద్రంలో కూడా సరైన సర్వే ... మీరు చేస్తే 1931వ సంవత్సరంలో జరిపిన సర్వే ఉంది. తరువాత సర్వేలు జరగలేదని కొన్ని కామెంట్స్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి అప్పీల్ చేస్తూ, ఈ జడ్జిమెంట్‌పైన, దీనిపైన.... మళ్లీ రాబోయే సంవత్సంలో అడ్మిషన్స్ జరగాలి. ఓ.బి.సి. లకు న్యాయం జరగాలి. సామాజిక న్యాయం జరగాలి. ఆ సామాజిక న్యాయం కోసం చట్ట సభల్లో చర్చిస్తే నష్టం లేదు. నా ఉద్ధేశ్యం ప్రకారం, దీని కంటే ముఖ్యమైన విషయం మరొకటి లేదు. సభని అడ్జర్న్ చేద్దాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద దీన్ని అలా చేయండి.

(అంతరాయం)

ప్రతాపరెడ్డి గారు మీకు ఇష్టం లేకపోతే మీ పార్టీ స్టాండ్ చెప్పుకోండి. మాకు అభ్యంతరం లేదు. తెలుగుదేశం పార్టీ స్టాండ్ క్లియర్‌గా ఉంది. వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయాలి. ఓ.బి.సి.లకు న్యాయం చేయాలి. అది జరిగి తీరాలి. దాని గురించి స్పష్టంగా చెపుతున్నాను. కనీసం ఓ.బి.సి.లకు....

MR.SPEAKER : Mr. Chandrababu Naidu, you made your stand now. మిగతా పార్టీల ఒపీనియన్ కూడా తీసుకోవాలి కదా.

ఉ. 9.30

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇది ఆషామాషీగా కాంగ్రెసు పార్టీ తీసుకోవడం కరెక్టు కాదు. మీరు అవసరం అయితే అడ్జర్నుమెంటు మోషన్ మీద మాట్లాడండి. ఎట్టి పరిస్థితులలోనూ ఇక్కడ ఇష్యూ మీద చర్చ జరగాలి. తర్వాతనే వేరే బిజినెస్ తీసుకుందాము తప్ప, ఇప్పుడు వేరే బిజినెసు తీసుకోవడానికి వీలు లేదని నేను చాలా స్పష్టంగా మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, I am on point of order. సార్, ప్రతిపక్ష నాయకులు చాలా గట్టిగా వారి వాదన వినిపించారు. వారు బలహీన వర్గాల వారికి న్యాయం జరగాలనే కోరికలో తక్కువ అని గానీ, మరొకరు ఎక్కువగా ఉన్నారనే భావన ఇది. వారికి చాలా పట్టుదల ఉంది. అంతకంటే మించి ఈ నాడు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి యు.పి.ఎ గవర్నమెంటుకు గాని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గానీ తక్కువ లేనటువంటి మోతాదులో పట్టుదల ఉంది. మాకు న్యాయం జరగాలనే పట్టుదల ఉంది. కానీ మన సభను కూడా తమరు నడిపించేప్పుడు కూడా మనం రూల్సుకు లోబడే నడిపించాలి. నేను వారిని కూడా రిక్వెస్టు చేస్తున్నాను. ఆర్టికల్ 511 కౌల్ అండ్ షక్దర్‌ను ఒకసారి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారూ, దయచేసి మీరు తెప్పించుకుని చూడండి.

( ప్రతిపక్షాల నుంచి అంతరాయం )

చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నప్పుడు ఎవరో  మాట్లాడటానికి ప్రయత్నం చేస్తే  వారు ఎలా బాధపడ్డారో, రియాక్టు అయ్యారో  అలాగే నేనూ రియాక్టు కావలసి వస్తుంది.  ఇది ఒక అలవాటు చేసుకోవడం మంచిది కాదండీ.

> " A matter is not subjudice until the legal proceedings actually start. But the moment a complaint is filed or a petition is launched involving jurisdiction of any of the Courts in India, the Court is seized of the matter and to that extent, the jurisdiction of the House to discuss the matter is barred. No adjournment motion in the moving of which leave of the House has been granted cannot be proceeded with if at the time appointed for taking up the motion the matter has become subjudice. The matter which is appealable cannot be discussed by the House although, it may be the unanimous desire of the House."
>
> I repeat Sir,
>
> "although it may the unanimous desire of the House to discuss the matter which is subjudice, the Speaker is bound to forbid it ."
>
> Sir, this is the Rule position.

(అంతరాయం )

SRI KOMIREDDY RAMULU (Metpally) : Is it death warrant against backward Classes? The Chief Minister is right. The Legislative Affairs Minister is wrong. He is misleading. The Chief Minister has said that he will pass resolution.

MR.SPEAKER : Komireddy Ramulu garu kindly listen to me

శ్రీ కె. రోశయ్య :  మీరు  అవకాశం తీసుకుని ..........

MR.SPEAKER : Komireddy Ramulu garu, the Hon'ble Minister is only enlightening the House on the proceedings.

శ్రీ కె. రోశయ్య :  నేను న్యాయవాదిని కాదు.   నేననేది  ( గౌ. సభ్యులు కె. రాములు ను ఉద్దేశించి) మీరు సుప్రీం కోర్టు న్యాయవాది.

( అంతరాయం )

నేనన్నానా ?  నేననేది  మీరు సుప్రీం కోర్టు న్యాయవాది.

అధ్యక్షా, రాములు గారికి నేను మాట్లాడటం పట్ల ఎలర్జిటిక్‌గా ఉంటే నేను మాట్లాడను.  ముఖ్యమంత్రి గారిని చదివి వినిపించమంటాను.  నేను  ముఖ్యమంత్రి గారిని గానీ, మిమ్మల్ని గానీ, సభను గానీ ప్రక్కదోవ పట్టించను.  అలా పట్టించవలసిన దుర్గతిలో లేను.  అలాంటి దిక్కుమాలిన వృత్తిలో లేను.  సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం నా జీవితంలో చేయలేదు.  చేయబోను కూడా.   సార్, ఆయనకు నేను మాట్లాడితే

ఎలర్జిటిక్‌గా ఉంది. వారు సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది. వారి శాస్త్ర విజ్ఞానాన్ని తప్పు పట్టడానికి నేను తయారుగా లేను. I will pass it on to the Chief Minister. సీఎం గారు ఇష్టమైతే చదివి వినిపిస్తారు.

(Interruptions from Sri Komireddy Ramulu)

MR.SPEAKER: Minister garu, you have already informed. One minute…. Ramulu garu, you want to quote anything? I will come to you……

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ శాసన సభలో ....

MR.SPEAKER: One minute. Ramulu garu, you can express . You kindly express your views. You please cool down. He is only quoting the Rule to enlighten the House on the procedure.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నేను టెక్నికాలిటీస్ గురించి, రూల్సు గురించి చెప్పడం లేదు. ఈ శాసన సభలో మనం ఆలోచించవలసింది, 50 శాతం కన్నా ఎక్కువ పాపులేషన్ ఓబీసిల ఇంట్రెస్టు చూసి, టెక్నికాలిటీస్ గురించి మాట్లాడుతున్నారంటే, 50 శాతం కన్నా ఎక్కువ ఓ.బి.సి. ల గురించి, మాట్లాడాలంటే ఊరికే టెక్నికాలిటీస్ గురించి మాట్లాడాలి. ఈ ప్రభుత్వం తప్పించుకుందామంటే, తప్పించుకోడానికి వీలు లేదు. మన రాజ్యాంగంలో ఇది సుస్పష్టంగా ఉందని చెబుతున్నాను. I am quoting………

( అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : రామకృష్ణుడి గారి పర్మిషన్‌తో ..

MR. SPEAKER: Now, one minute. Whatever is happening in the House….I request the Hon'ble Members….. while the matter might be of emotional, while the matter might be important, there is no second opinion on this the House is unanimous on its views. But, at the same time, this House is bound by certain rules, regulations, procedures and practices. The Hon'ble Legislative Affairs Minister has read out a portion of the procedure. Ramulu garu, you can also show me the procedure. You kindly refer the procedure. Definitely, you will also be allowed. The House has to run through certain procedures and practices.

( అంతరాయం)

మనకు రూల్సు ఉన్నాయి. దాని ప్రకారం చేయాలి. Via-media a suggestion which came up is, the matter which is subjudice, if it cannot be discussed in the House it is not the end of the issue అని చెప్పారు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మన రూల్సు గాని, ట్రెడిషన్సు గాని అన్నీ రాజ్యాంగాన్ని బేస్ చేసుకుని ఉన్నాయి. అందుచేత, రాజ్యాంగంలోని ఆర్టికల్ 211 ప్రకారం మనం ఏ జడ్జిమెంటు అయినా ఫ్లోరులో డిస్కషన్ చేయడానికి అవకాశం ఉంది. ఒక జడ్జి గురించి డిస్కషన్ చేయడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే, మనం ఒక స్పెషల్ మోషన్‌ను మూవ్ చేయాల్సిన అవసరం ఉంది.

MR. SPEAKER : The Chief Minister is leading a delegation tomorrow. The matter can be taken up. That option has been given to the House also. These are the options available.

శ్రీ వై. రామకృష్ణుడు : ఆర్టికల్ 211 ప్రకారం మనం ఏ జడ్జిమెంటు అయినా ఫ్లోరులో డిస్కషన్ చేయడానికి అవకాశం ఉంది. ఒక జడ్జి గురించి డిస్కషన్ చేయడానికి అవకాశం లేదు. That is my point. అందుచేత, ఇప్పుడు స్పెసిఫిక్‌గా జడ్జి గురించి డిస్కషన్ చేయకూడదని అన్నారు తప్ప, ఆ జడ్జిమెంటు వచ్చినపుడు ప్రజల మీద కాని, ఒక సెక్షను గాని, లేదా టోటల్‌గా ప్రజలకు అది ఎఫెక్ట్ అవుతున్నపుడు దానిని గురించి డిస్కషన్ చేయవచ్చు.

MR.SPEAKER : As you said the House is entitled to discuss the matter, can you please explain whether it is on interim judgment or final judgment? I could not follow. Kindly enlighten me

SRI Y.RAMAKRISHNUDU : Article 211 restricts discussion in the Legislature:

> "No discussion shall take place in the Legislature of a State with respect to the conduct of any judge of the Supreme Court or High Court in discharge of his duties."

అధ్యక్షా, నేను ఇందాకనే చెప్పాను. నేను మనవి చేసింది, మన రూల్సు, ట్రెడిషన్సు అన్నీ రాజ్యాంగాన్ని అనుసరించే ఉంటాయి. రాజ్యాంగంలో అవి డైరెక్టు చేస్తాయి. లెజిస్లేచర్‌లో ఏ రూలు తీసుకోవాలి, పార్లమెంటులో ఏ రూల్సు చేసుకుంటాము అవన్నీ రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. అందుచేత, the Constitution has directed the Legislature to have its own rules.

ఉ.9.40

రెండవ విషయం ఏమంటే సబ్‌జ్యుడిస్ అవుతుందని రోశయ్యగారు చెప్పారు. కోర్టులో ఉందని చెప్పారు. ఆల్‌రెడి ఇంటెరిమ్ జడ్జిమెంట్ వచ్చింది. లక్షలాదిమంది ఒ.బి.సి. స్టూడెంట్స్‌కు ఈ సంవత్సరం అడ్మిషన్స్ లేకుండాపోయే ప్రమాదం ఉన్నది. అందుచేతనే నేషన్ అంతా రియాక్ట్ అవుతోంది. ఇంటెరిమ్ జడ్జిమెంట్ వచ్చింది కాబట్టి అది అమలవుతుంది. అది అమలైతే లక్షలాదిమంది ఒ.బి.సి. స్టూడెంట్స్ నష్టపోయేప్పుడు ఈ చట్టసభలు స్పందించాలి. చట్టసభల యొక్క వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేయాలి. మన వ్యూస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారికి తెలియచేస్తాము. డైరెక్ట్‌గా సుప్రీంకోర్టుకు కూడా మనం చెప్పుకునే అవకాశం ఉంది. ఈ విషయానికి సంబంధించి పార్లమెంట్‌లో రిజల్యూషన్ పాస్ చేశారు. ఇది సబ్‌జ్యుడీస్‌క్రిందకు రాదు. ట్రెడిషనల్‌గా అనేక సందర్భాలలో కోర్టులముందు, కమిషన్స్‌ముందు ఉన్న అనేక ఇష్యూస్‌ను మెరిట్స్, డీమెరిట్స్‌లోకి పోకుండా ఈ హౌస్‌లో చర్చించిన సందర్భాలు ఉన్నాయి. 50% పైన ఉన్న ఒ.బి.సి.ల ఇంట్రెస్ట్‌ను కాపాడటానికి ప్రయత్నించాలి తప్ప టెక్నికాలిటీస్‌లోకి వెళ్లరాదు.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, నిన్న సుప్రీంకోర్టు ఇంటెరిమ్ ఆర్డర్ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల వారందరు ఆందోళనకు గురవుతున్నారు. కేవలం ప్రజానీకమేకాకుండా రాజకీయ పార్టీలు కూడా ఆందోళనలో ఉన్నాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది కాబట్టి, ఇష్యూ సబ్‌జ్యుడిస్ అవుతుంది కాబట్టి మనం చర్చకు తీర్మానం తీసుకునే అవకాశం లేదని మంత్రిగారు చెబుతున్నారు. కాని మనం చేయబోయే తీర్మానం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వెనుకకు తీసుకోండనో లేదంటే మనకు అనుకూలంగా జడ్జిమెంట్ ఇవ్వాలనో కాదు. సుప్రీంకోర్టు తన ఇంటెరిమ్ ఆర్డర్‌లో కేంద్రప్రభుత్వం అందించిన సమాచారంలో ఒ.బి.సి.లకు

సంబంధించిన జనాభా లెక్కలు, 1931 ప్రాంతంలో చేసిన జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ అడిగారు. సుప్రీంకోర్ట్ కోరిన లేటెస్ట్ జనాభా లెక్కలు, లేదంటే ఇంకా ఏ సమాచారం కావాలంటే ఆ సమాచారాన్ని కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్ట్ ముందు పెట్టాలి. కేంద్రప్రభుత్వం సరైన సమాచారం ఇవ్వటంలో వెనుకంజ వేసిందా లేక కొంత నిర్లక్ష్యం వహించిందా అనేది ఇంటెరిమ్ ఆర్డర్‌లో చాలా స్పష్టంగా కనపడింది. పాప్యులేషన్ సక్రమంగా లేదని తెలిపిన సందర్భంగా.............

MR. SPEAKER: I am advising the Hon'ble Members that let us not getting into the merits and demerits of the matter which is pending in the Court. Please take up the other aspects of the case.

డా. జి. విజయరామారావు: సుప్రీంకోర్ట్ అడిగిన సమాచారం ఇవ్వటంలో కేంద్రప్రభుత్వపరంగా జాప్యం జరిగింది. సుప్రీంకోర్ట్‌నుండి చిట్టచివరి జడ్జ్‌మెంట్ వచ్చేట్లుగా ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టాలని, ఒ.బి.సి. వర్గాలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. శాసనసభలో తీర్మానం చేయటంలో పెద్ద ఇబ్బంది ఉండకూడదు. శాసనసభలో తక్షణమే తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, జరుగుతున్న చర్చ అంతా సుప్రీంకోర్ట్ చర్యకు సంబంధించి జరుగుతోంది. దీనిపైన నేను అనటం కాదు, పెద్దలు అర్జున్‌సింగ్‌గారు ఏమంటున్నారంటే, "రాజ్యాంగ చట్టపరమైన చర్చలు అనే ఆర్టికల్‌లో అర్జున్‌సింగ్ 27% క్వోటాపై సుప్రీంకోర్ట్ జారీచేసిన స్టేకు వ్యతిరేకంగా ప్రభుత్వ, రాజ్యాంగ, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ వనరులశాఖా మంత్రి అర్జున్‌సింగ్ చెప్పారు" అని పేపర్లో వచ్చింది. ఇదెప్పుడు జరిగింది? Immediately after the judgement రియాక్షన్ ఇది. వాస్తవంగా 27% రిజర్వేషన్ ఇస్తున్నారు. ఈ రిజర్వేషన్ మాట రాగానే కొంతమంది వ్యతిరేకులు సుప్రీంకోర్ట్‌కు వెళ్లారు. Parliament is the supreme. పార్లమెంట్ ఒక చట్టం తయారుచేసి 27% రిజర్వేషన్ ఇచ్చింది. తరువాత దానిపైన కూడా కొంతమంది సుప్రీంకోర్ట్‌కు వెళ్లారు. పార్లమెంట్ రెండుసార్లు యునానిమస్‌గా తీర్మానం చేసింది. దాని తరువాత యునానిమస్‌గా చట్టం చేసింది. దానిపై సుప్రీంకోర్ట్‌లో ఇద్దరు జడ్జెస్ కలిగిన ధర్మాసనం స్టే ఇచ్చింది. అర్జున్‌సింగ్‌గారు ఆ మాట ఎందుకు అన్నారంటే న్యాయపరంగా అడ్వాన్స్‌మెంట్ పిటిషన్ వేసుకోవటానికి వీలుంది. సుప్రీంకోర్ట్ మండల్ కమిషన్‌కు సంబంధించి ఇచ్చిన తీర్పు విషయంలో 50% మంది బి.సి.లు ఉన్నారని ఫుల్ బెంచ్ ధర్మాసనం ఒప్పుకున్నది. ధర్మాసనం ఒప్పుకున్న తరువాత ఇంకొక ధర్మాసనం మరొక మాట చెప్పటానికి వీలులేదు. ఫుల్ బెంచ్ చెప్పింది. ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకునే అడ్వాన్స్‌మెంట్ పిటిషన్ వేస్తామని చెప్పారు. మనం చేయవలసినది ఏమంటే, " మీనుండి వచ్చిన ఈ రియాక్షన్ మంచిదే, తొందరగా చేయండి, అన్ని రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి, నూటికి 50% మంది ఆందోళనలో ఉన్నారు" అని చెప్పాలి. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు దాటి 60వ సంవత్సరాలు సమీపిస్తున్నప్పటికీ ఈరోజు ఈ వ్యవస్థలోకి వీరు సగం మంది రాలేదు. వస్తే ఈ రకమైన తీర్పులు ఉండవు, ఈ రకమైన తప్పుడు నిర్వచనాలు ఉండవు. మా బాధంతా ఏమంటే 50% మందికి నోరు లేదు. అరకొరగా వాడో, వీడో నోరున్నవారు వస్తే దానికి తప్పుడు నిర్వచనం ఇస్తున్నారు. అదే నా ఆందోళన. ముఖ్యమంత్రిగారికి నేను మనవిచేసేదేమంటే రేపు మీరు ఢిల్లీకి వెళుతున్నారు. మనం వెళ్లేది మరొక సమస్య మీద. ఈ సమస్యను దానితో కలపటంవలన ఆ సమస్యకు, ఈ సమస్యకు, దేనికి న్యాయం జరగదు. అది డైల్యూట్ అవ్వటానికి వీలుంది. అర్జున్‌సింగ్‌గారు మనకంటే ముందుగా రియాక్ట్ అయ్యారు. అన్ని రాజకీయ పార్టీలు రియాక్ట్ అయ్యాయి. మొత్తం ఈ రాష్ట్ర శాసనసభనుండి ఖచ్చితంగా అర్జున్‌సింగ్‌గారు చేస్తున్న చర్య

సరైనదని, దీనికి సంబంధించి అడ్వాన్స్‌మెంట్ పిటిషన్ వేయాలని చెప్పాలి. నూటికి 50% మంది ఉన్న ఈ ఒ.బి.సి. కేటగిరిలో అల్లాడుతున్న, అణగారుతున్న కులాలు 93 నుండి 96 వరకు ఉన్నాయి. వాటికి సంబంధించిన రిజర్వేషన్ ఉండవలసిన అవసరం ఉన్నది. ఆంధ్రభూమిని మీరు చూశారో, లేదో! పెద్ద విజయోత్సాహంతో రంగులు పోసుకుంటున్నారు. రెండు వర్గాల మధ్య ఇంత దుర్మార్గం ఎందుకైనది? ఎంతకాలం రిజర్వేషన్స్ కావాలి? అందుకోసం పాలకులు చర్యలు తీసుకోవాలి. ఈరోజు అధికారంలో ఉన్న యు.పి.ఎ. ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నాము. మేము కూడా వెంటపడుతున్నాము. అక్కడ ఉన్న ప్రభుత్వం, ప్రత్యేకంగా అర్జున్‌సింగ్‌గారు ఒక కమిట్‌మెంట్‌తో వచ్చారు. వారికి సాలిడారిటీ తెలిపితే తప్పేముంది? ఆ రకమైన సాలిడారిటి చెప్పాలి. ఆర్టికల్ 211 ఉన్నది. రాజ్యాంగంలో మనందరినీ నిర్దేశిస్తున్న ఆర్టికల్ ఇది. మన సాంప్రదాయాలను, పద్ధతులను ఇది నిర్దేశిస్తున్నది. ఏ జడ్జిమెంట్‌పైన, ఏ తీర్పుపైన మనం మాట్లాడటంలేదు, aggrieved by the judgement of the so so అని అప్పీల్ వేసేప్పుడు మనం అంటాము. వచ్చిన తీర్పుకు we are aggrieved and we are appealing to the Government of India to take necessary steps. దాంట్లో తప్పేముంది? ఈ రోజు ఉన్న ఈ న్యాయవ్యవస్థలో దాదాపు సగానికి పైన అణగారిన వర్గాలు ఉండాలి. అప్పుడు మాత్రమే తగిన న్యాయం జరుగుతుంది. ఇది 50 సంవత్సరాల పాలకుల పాపం తప్ప మరొకటి కాదు సర్.

శ్రీ చాడా వెంకటరెడ్డి: నిన్న సుప్రీంకోర్ట్ ఈ 27% ఒ.బి.సి.లకు సంబంధించి ఇచ్చిన ఇంటెరిమ్ జడ్జిమెంట్‌లో పేర్కొన్నటువంటి ఈ తీర్పు దురదృష్టకరం. దీనికి సంబంధించి అన్ని పార్టీలు దేశవ్యాప్తంగా రియాక్ట్ అయ్యాయి, ఆవేదనను వ్యక్తంచేశాయి. ఆందోళన వ్యక్తంచేస్తున్న పరిస్థితి ఉన్నది. వాస్తవానికి ఇది సామాజిక, ఆర్థిక సమస్య. వెనుకబడిన తరగతులవారు ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించిన వారికి తప్పనిసరిగా రిజర్వేషన్ ఉండాలనే ఉద్దేశ్యంతో యు.పి.ఎ. గవర్నమెంట్ అన్ని పార్టీలవారితో ఏకగ్రీవంగా తీర్మానంచేసి చట్టం పాస్‌చేసి నిర్ణయం తీసుకున్నారు. ఈ అకడమిక్ ఇయర్‌నుండి అన్ని విద్యాసంస్థలలో అమలుచేయటానికి నిర్ణయం తీసుకున్నారు. కొన్ని సంస్థలు, కొంతమంది వ్యక్తులు సుప్రీంకోర్ట్‌కు వెళ్లటంవలన ఇంటెరిమ్ ఆర్డర్ ఇచ్చి ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటం ఆడే పరిస్థితి వచ్చింది. వారు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చింది. మనం ఇక్కడ ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్ ఇచ్చాము. దానికి కూడా సుప్రీంకోర్ట్ తీర్పువలన ఎటువంటి విఘాతం, నష్టం కలిగిందో ఇప్పుడు ఇక్కడ కూడా అదే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు సుప్రీంకోర్ట్ ఇంటెరిమ్ జడ్జిమెంట్‌కు భిన్నంగా మనం చర్చించటంలేదు, మాట్లాడటంలేదు. ఇప్పుడు శాసనసభ జరుగుతోంది కాబట్టి ఒ.బి.సి.లకు సంబంధించి, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు సంబంధించి, అణగారిన తరగతులకు సంబంధించి మనందరం కలసి శాసనసభలో తీర్మానంచేస్తే అది ఆంధ్రప్రదేశ్ ప్రజలయొక్క మనోభావాలను తెలిపే తీర్మానం అవుతుంది. కనుక మనం ఒక తీర్మానంచేసి కేంద్రప్రభుత్వానికి పంపాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోరుతోంది, తప్పనిసరిగా పార్లమెంట్ చేసిన దానిని అమలుపరచాలని చెప్పాలి. మరొక్కసారి సుప్రీంకోర్ట్ దృష్టికి తీసుకెళ్ళి, మధ్యంతర అప్పీలుచేసి అవసరమైతే ఈ అకడమిక్ ఇయర్‌నుండే అమలుకు పూనుకోవాలని చెప్పటం తప్పు కాదు, సబ్‌జ్యుడిస్ కాదు.

ఉ. 9.50

ఒ.బి.సిలకు సంబంధించిన సమస్యను తప్పనిసరిగా సీరియస్‌గా తీసుకోవాలి. సి.పి.ఐ పార్టీ యు.పి.ఎ ప్రభుత్వానికి బయట నుండి సపోర్ట్ ఇస్తుంది. ఈ సమస్యకు సంబంధించి తప్పనిసరిగా తీర్మానం చేసి పంపడం సబబుగా ఉంటుందని చెబుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: సార్, చిన్న పాయింట్ అఫ్ సబ్మిషన్. రామకృష్ణుడు గారు, విజయరామా రావు గారు మాట్లాడుతూ రోశయ్య గారు ఇలా మాట్లాడారు అని అన్నారు. అది నా స్వంత మాట కాదు, పొరపాటున కూడా నేను మాట్లాడలేదు. నేను కౌల్ అండ్ షెక్ధర్ ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఏదో దౌర్భాగ్యం అని అంటున్నారు. దౌర్భాగ్యం ఉంది. ఏం చేస్తాము, ఆ దౌర్భాగ్యాన్ని భరించవలసిందే. నేను కౌల్ అండ్ షెక్ధర్‌లోని ప్రాక్టీసెస్‌లో ఒక అంశాన్ని చదివి వినిపించాను. నాకు స్వంత మాటలు చెప్పేంత తెలివితేటలు, విజ్ఞానం లేవు. రామకృష్ణుడు గారు, రోశయ్య గారు అన్నారని చెబుతున్నాను. నేను ఎక్కడ అన్నానండి? దాంట్లో ఉన్నది చదివి వినిపించాను. అది కూడా తప్పు అని శాసనం చేస్తే చదివి వినిపించను. విజయరామా రావు గారు కూడా అపార్థం చేసుకోనక్కరలేదు. నా సొంత మాటలు చెప్పలేదు. నేను చదివి వినిపించాను. నేను ఒ.బి.సి రిజర్వేషన్‌కు వ్యతిరేకం అనే భావన కలిగిస్తున్నానని ఎవరైనా అనుకుంటే వారికి నా నమస్కారం. అలాంటి ఆలోచన కలిగి ఉన్నవారికంటే వంద రెట్లు ఒ.బి.సిలకు రిజర్వేషన్లు కొనసాగాలని నేను కోరుకుంటున్నాను. రూల్స్ లో ఒక రూల్ చదివి వినిపించాను. వారు, రాజ్యాంగంలో ఒక నిబంధన అంటే ఒక చాప్టర్‌ని చదివి వినిపించారు. అది రామకృష్ణుడు గారు చెప్పిన మాట. రాజ్యాంగంలో ఉన్న మాటను వారు చదివి వినిపించారు. అదే విధంగా, నేను కూడా రూల్ బుక్‌లో ఉన్నది అది చదివి వినిపించాను. ఆ రూల్ బుక్ నాది కాదు. నేను authorని కాదు. Authorకి ఉన్న తెలివితేటలు నాకు లేవు. వాళ్ల లాంటి వారు, న్యాయవాదులు authorsగా ఉంటారు. విషయం మీద మాట్లాడమనండి. వారి వాదనను వినిపించమనండి. By implication also, కొంత మంది దీనికి వ్యతిరేకం, గవర్నమెంట్ వ్యతిరేకం అనే భావనలో ఉండడం సరి కాదు. అర్జున్ సింగ్ గారు కాంగ్రెస్‌కు చెందిన వారు కాదా? యు.పి.ఎ ప్రభుత్వంలో అర్జున్‌సింగ్ మానవ వనరుల శాఖామంత్రిగా గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. అందరి మద్దతు తీసుకుంటున్నారు. సంతోషం ఏమిటంటే, కాంగ్రెస్ వారి మద్దతే కాదు, మాకు మద్దతు ఇస్తున్న సి.పి.ఐ, సి.పి.ఐ(యం) వారి మద్దతే కాదు, ప్రతిపక్షం కూడా ఈ విషయంలో కలిసి వస్తున్నందుకు వారికి కూడా నా ధన్యవాదాలు.

(INTERRUPTIONS FROM SRI Y.RAMAKRISHNUDU, MEMBER, TDP)

MR. SPEAKER : It is alright. The way it is interpreted is what he has appealed to the House. Nothing on that. Nothing personal from your side or this side. It is only you have quoted from the Constitution. The Hon'ble Minister has quoted from the Rules and Practices.

SRI Y. RAMAKRISHNUDU : He has quoted on behalf of the Government.

MR. SPEAKER : From your side or from their side, you have been quoting only to enlighten the Chair. That is enough. Let me get the views of the entire House. Let us not get into the technicalities.

جناب اکبرالدین اویسی۔ محترم اسپیکر صاحب او۔بی۔سی۔ کے 27% ریزرویشن کے تعلق سے کل سپریم کا Interm فیصلہ آیا جس میں سپریم کورٹ نے Stay دیا ہے جس پر ایوان میں مباحث ہو رہے ہیں۔ سب سے پہلے میں یہ جاننا چاہتا ہوں کہ تحریک التواء کو قبول کر لیا گیا ہے یا مسترد کر دیا گیا ہے۔

جناب اسپیکر۔ ہر پارٹی کی جانب سے صرف رائے لی جا رہی ہے۔

جناب اکبرالدین اویسی۔ اس مسئلہ پر مباحث کر رہے ہیں کیا اس تحریک التوء کو قبول کر لیا گیا ہے یا مسترد کر دیا گیا ہے۔

---

MR. SPEAKER : I am only taking the views and at the end of it, I will also enlighten the House. If at all, there is any deviation in this and which does not fit into the regulations of the House, such matters will also be examined and if need be, I will inform the Members and expunge that also.

SRI AKBARUDDIN OWAISI : The importance of my asking this question was, in spite of the Adjournment Motion being ruled out and not being admitted, whether it is the Ruling Party or the Opposition Parties are having a discussion on this issue. Before I say anything, that is the reason I want a clarification from your kindself. Can I speak on this issue or are we supposed to give our opinion on the legality of the issue? These are the two issues.

MR. SPEAKER : Yes, I appreciate the clarification you are seeking. Now the matter before the House, like at the outset itself, I have told the Hon'ble Members that there are two issues before the House. One is as far as the reservations are concerned, on that aspect, there is unanimity in the House. There is no ambiguity and there is no second opinion on that. Now to take up the matter for the House to discuss the issue, the matter is in the court and there are certain limitations for the House. Now, if the Hon'ble Members going through the limitations of the rules, if you can enlighten me on the aspects, whether it can be taken up or not, then I can give my views on that. So, the issue before the House, whether the matter which is pending before the court can be taken up here or if there is any other form in which we can take up the matter.

SRI AKBARUDDIN OWAISI : The matter is *sub judice*. It is absolutely right. But an interim order, a stay has been given in that regard. Also, few observations have been made by the Hon'ble, the Supreme Court. Like 1931 census was taken into consideration for providing 27% reservation; that 1931 census is of old one; and that new data and statistics may be produced in the court for the court to give a final judgment in that regard. As far as the legality is concerned, the book says that this House and the Parliament can debate on a judgment. We cannot question the conduct of a judge. But a debate could be allowed in the Parliament or in the Legislature on the judgment. The Parliament or the Legislatures have the full right to say on the judgment. It would not come under the contempt of any court as such. And as far as OBCs. are concerned, our Party feels that 27% reservation which was provided by the UPA Government, the Constitutional obligations and hurdles were already cleared. This Bill was brought in the Parliament and the Parliament had cleared it. In spite of that, it has been struck down by some observations. The Hon'ble Chief Minister has just now mentioned that the Government would pursue this issue to the Prime Minister when they are meeting in connection with Babli Project. I would also like to bring to your kind notice

as to the observations by the Supreme Court that the statistics which have been provided by the Central Government were not enough and new statistics were asked to be produced. In this connection, I would like to remind that a judgment was given by the same court with regard to the reservations to be extended to minorities also. And it is so sad Sir, I am not criticizing anybody. Everybody claims to be the champions of minorities and OBCs. For OBCs. everybody raised their voice and with everybody's voice, we as a minority party and as a minority leader, we fully support that 27% reservation should be given for OBCs. But it is so sad that whether it is TDP or the Communist Parties who claim to be the champions, nobody has mentioned about providing of 5% reservation to the muslims. It was struck down by the High Court and the Supreme Court. When the Chief Minister is meeting with the Prime Minister, in the same context, same request should be made to the Central Government that the Central Government sees to it that 5% reservation is provided to the muslim minorities. As far as moving of the Resolution being demanded by the political parties is concerned, we say that if a Resolution is going to be passed, in that Resolution, 5% reservation to muslims should also be included so that whatever Constitutional hurdles or legal hurdles are there, they should be the same. Also, because here the State Government says that they would provide 5% reservation whereas the UPA Government at the Centre does not have any plan to provide the same. We need a clarification in that regard.

As far as OBCs. are concerned, our Party stands one with all 27% reservation to OBCs. which has been provided by the UPA Government should be provided. All the legal hurdles which have come in between should be taken care of and lastly, it is very rightly said that the interim order has been given yesterday. We have yet to receive the copy of the same. Once we are in receipt of the copy, the legal department would study the judgment and later on, necessary steps would be taken. We could move a Resolution in that regard and send to the Central Government.

ఉ.10.00

శ్రీ కొమిరెడ్డి రాములు ః Speaker Sir, I am really thankful to you for giving me this opportunity. ఓబిసి ల రిజర్వేషన్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకెళ్లాలని, ఇక్కడ ఒక రిజల్యూషన్ పాస్ చేయాలని చెప్పి నేను అడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చాను. ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు, వారు రేపు ఢిల్లీకి అందరినీ తీసుకెళ్లి ప్రధానమంత్రిగారితో మాట్లాడతామన్నారు. వారిని నేను కలిసినపుడు ఈ విషయంపై సభలో రెజల్యూషన్ మూవ్ చేస్తామన్నారు. అయితే ఆ రెజల్యూషన్ మూవ్ చేయవద్దని ఎవరు అడ్వయిజ్ ఇచ్చారో నాకు తెలియదు . రిజల్యూషన్ మూవ్ చేయడమన్నది సుప్రీంకోర్టుకు వ్యతిరేకమనో, జడ్జీలకు వ్యతిరేకమనో, లేకపోతే ఇంటెరిమ్ ఆర్డర్స్‌కు వ్యతిరేకమనో కాదు. ముఖ్యమంత్రిగారు మొదటిసారి ఈ రెజల్యూషన్ పెడతామని అంగీకరించినప్పటికీ, మళ్లీ ఇక్కడికి వచ్చిన తర్వాత ఎవరో వారిని తప్పుగా అడ్వయిజ్ చేసి మొత్తం ఈ అసెంబ్లీ సమయాన్ని వ్యధా చేయడమే గాకుండా , ఓబిసి సెంటిమెంట్స్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేశారో వాళ్లు దాన్ని వెనక్కి తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. నిన్నటి సుప్రీంకోర్టు ఆర్డర్ కు సంబంధించి స్టే తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఓబిసి లకు 27 శాతం రిజర్వేషన్ తీసుకొస్తామనే విషయం యుపిఏ మేనిఫెస్టోలో కూడా వుంది. అర్జున్‌సింగ్‌గారు ఆ విషయంపై మాట్లాడారు, యుపిఏ పార్ట్‌నర్స్ అందరూ కూడా చెప్పారు, కరుణానిధిగారు కూడా సోనియాగాంధీగారితో మాట్లాడారు. సోనియాగాంధీ గారి నాయకత్వంలో ఓబిసి లకు 27 శాతం రిజర్వేషన్ తీసుకొస్తామని రాజశేఖర్‌రెడ్డిగారు చాలా గట్టి పట్టుదలతో వున్నారు. దాని కోసం ఢిల్లీకి డెలిగేషన్ తీసుకెళతామన్నారు. సార్, ఇక్కడ ప్రొసీజర్ మీద డిస్‌కషన్ జరుగుతోంది. ప్రొసీజర్ ఏముంటుంది సార్? పేదవారికి తిండి పెడుతున్నపుడు, మన ప్రొసీజర్ గురించి పుస్తకాలు చదువుతామా సార్? దీన్ని ఎవరైనా

ఒప్పుతారా? ఇంత పెద్ద ప్రొసీజర్ తీసుకొచ్చారు . దీంట్లో exemption clause కూడా వుంది సార్. Court of Laws, Court of Enquiries - వీటిని differentiate చేశారు. కౌల్ అండ్ షక్థర్ బుక్‌ను ఇక్కడికి తీసుకొచ్చి రెఫర్ చేస్తూ , ఒక పెద్ద ప్రొహిబిషన్‌ను చూపించారు. ఒకవేళ ఈ ఇష్యూను గనుక మనం ఇక్కడ డిస్కస్ చేసినట్లయితే, contempt of court క్రింద సుప్రీంకోర్టు ఇక్కడున్న సభ్యులందరినీ, రాజశేఖర్ రెడ్డి గారి నుంచి చంద్రబాబు వరకు, కొమిరెడ్డి రాములు వరకు అందరినీ తీసుకెళ్లి జైళులో పెడుతుందనే ఒక భయంకరమైన పరిస్థితి క్రియేట్ చేశారు సార్ . ఇది అన్యాయం . రూల్ –66 లో ....... this is an exemption clause. మీ పర్మిషన్‌తో ఏదైనా కోర్టు ముందుగానీ, కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీస్ ముందు గానీ, ట్రిబ్యునల్ ముందు గానీ, కమిషన్ ముందు గానీ ఉన్న మేటర్‌ను డిస్కస్ చేయవచ్చని వుంది. దీంట్లో ఎవ్వరూ కూడా సుప్రీంకోర్టును క్రిటిసైజ్ చేయడం లేదు. యుపిఏ మేనిఫెస్టోలో ఉన్న ప్రకారం రాజశేఖర్‌రెడ్డిగారు ముందు రెజల్యూషన్ పాస్ చేద్దామన్నారు. ఆర్టికిల్ –208 నుంచి తర్వాత ఆర్టికిల్–211 నుంచి ఈ పుస్తకం వచ్చింది సార్. ఎప్పుడూ కూడా మీ చేతిలో discretion వుంటుంది. మీ డిస్క్రిషన్‌ను ఎక్సర్‌సైజ్ చేయడానికి లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు ప్రోత్సహించాలి గానీ దాన్ని కర్టెయిల్ చేయకూడదు. మొత్తం దేశమంతా చూస్తోంది, డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు ఏవిధంగా మంచి పని చేస్తున్నారో, ఏవిధంగానైతే సోనియాగాంధీగారు ఈ రిజర్వేషన్‌కు కట్టుబడి వున్నారో, ఏదైతే అర్జున్‌సింగ్‌గారు చేస్తున్నారో, దానికి వ్యతిరేకంగా ఏదైతే చేయడానికి ప్రయత్నిస్తున్నారో దాన్ని నేను ఖండిస్తున్నాను సార్. రామకృష్ణుడుగారు ఒక రూల్, ఆ తర్వాత రోశయ్యగారు మరొక రూల్ చెప్పారు. ఈవిధంగా రూల్స్ చెప్పుకుంటూ పోతామా సార్? గత మూడు సంవత్సరాలలో ఎక్కువ సమయం రూల్స్ చెప్పుకోవడానికి సరిపోయింది. ముఖ్యమంత్రిగారు సామాన్యులకు, దరిద్ర నారాయణులకు ఏదైతే సాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారో,ఆ ప్రయత్నానికి గండికొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇతరుల అడ్వయిజ్‌తో ఈ విధంగా జరగకూడదని మనవి చేస్తున్నాను. రేపు ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి డెలిగేషన్‌ను తీసుకెళ్లినపుడు తప్పనిసరిగా ఈ విషయాన్ని ప్రధానమంత్రిగారు, యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారి దృష్టికి తీసుకెళ్లాలని మనవి చేస్తున్నాను. Before concluding, మీరు చర్చ చేపట్టినా, చేపట్టకపోయినా I will leave this to your discretion. ముఖ్యమంత్రిగారిని with folded hands తో అభ్యర్థిస్తున్నాను , దీంట్లో సుప్రీంకోర్టుకు వ్యతిరేకంగా చేస్తున్నదేమీ లేదు, తప్పనిసరిగా 27 శాతం రిజర్వేషన్‌కు సంబంధించి constitutional amendment తీసుకరావడమో, లేకపోతే స్టే వెకేట్ చేయించే ప్రయత్నమో చేయాలని కోరుతున్నాను. ఇటువంటి అడ్వయిజర్స్ ఎవరైతే వున్నారో వారి మాటలు వినవద్దని కోరుతున్నాను. ఇంకా కొంచెం దూరం పోదామనుకున్నాను గానీ I have respect for all these people. ఇంకా రెండు సంవత్సరాలే ఈ అసెంబ్లీ గడువు వుంది. టెక్నికాలిటీస్ అంటున్నారు, ఈ టెక్నికాలిటీస్‌ను, కౌల్ అండ్ షక్థర్ బుక్ ను బయట పడేయండి సార్. రోశయ్యగారు ఏవైతే కామెంట్స్ చేశారో వాటిని ఆయన వాపసు తీసుకోవాలి, ఇటువంటి అడ్వయిజెస్ ఇవ్వకూడదని కోరుతున్నాను. (ఈ దశలో మైక్ కట్ అయింది.)

శ్రీ జి. కిషన్ రెడ్డి : స్పీకర్ సార్, నిన్నటి రోజు ఓబిసి రిజర్వేషన్స్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల పర్యవసానంలో ఈనాడు ఇచ్చిన వాయిదా తీర్మానాలను అనుమతించాలా లేదా అనే అంశపై చర్చ జరుగుతోంది. ఇండియన్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఐఐటి లు గాని, సెంట్రల్ యూనివర్శిటీలలో ఓబిసి లకు 27 శాతం రిజర్వేషన్ ఇచ్చే విషయంపై తీర్పు వచ్చింది. సుమారు 59 విద్యా సంస్థలకు సంబంధించిన తీర్పు ఇది. ఈ తీర్పు ప్రభావం బిసి విద్యార్థులపై చాలా ఎక్కువగా వుంటుంది. ఈ సందర్భంగా కోరేదేమంటే, తీర్పు ఏమి ఇచ్చారన్నది కాకుండా ఈరోజు మనం బిసి విద్యార్థుల సెంటిమెంట్స్‌ను

గౌరవించవలసిన అవసరం వుంది. బిసి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరంలో నష్టం కలుగకుండా, , అనేక రోజులుగా ఎక్స్‌పెక్ట్ చేస్తున్న విద్యార్థుల ఉత్సాహంపై నీళ్లు చల్లకుండా, పార్లమెంటు గానీ, శాసనసభలు గానీ, రాజకీయ పార్టీలు గానీ బిసి విద్యార్థుల సెంటిమెంట్స్‌ను గౌరవించవలసిన అవసరం వుంది. ఈ కోర్టుల తీర్పులపై మనమే ఈరోజు శాసనసభలో మాట్లాడలేకపోతే, బయట వుండే వారికి అసలు ఎటువంటి హక్కులు లేవు . బిసి విద్యార్థులను గౌరవించే విధంగా, వారి హక్కులను ప్రొటెక్ట్ చేసే విధంగా, ఈ శాసనసభలో తీర్మానం చేయవలసిన అవసరం వుంది. ఈరోజు ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఒకవేళ మీరు అనుమతించకపోతే ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, మా వాయిదా తీర్మానాలను పక్కన పెట్టండి, స్వయంగా ముఖ్యమంత్రిగారే తీర్మానం ప్రవేశపెట్టమన ండి. స్వయం గా ముఖ్యమంత్రిగారే ప్రభుత్వం తరపున తీర్మానం సభలో ప్రవేశపెడితే దాని మీద చర్చించడానికి మేమంతా సిద్ధంగా వున్నాం . ప్రధానమంత్రిగారిని కలిసినపుడు – ఈ విషయంపై మా అసెంబ్లీ తీర్మానం చేసిందండీ, మా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకమంతా బిసి విద్యార్థులకు సంబంధించిన రిజర్వేషన్‌కు కట్టుబడి వున్నారు, మీ వెనకే వున్నారని చెబుతూ, స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈ తీర్మానాన్ని రేపు ఢిల్లీకి వెళ్లినపుడు హ్యాండోవర్ చేయాలని కోరుతున్నాను. ఈ తీర్మానం చేసినంత మాత్రాన ఆకాశమేమీ ఊడిపడదు, భూమి బద్దలు కాదు, మన చట్టాలకు, మన నిబంధనలకు, మన నియమాలకు వచ్చే ప్రమాదమేమీ లేదు. కాబట్టి దయచేసి ఈ తీర్మానం ప్రవేశపెట్టి బిసి విద్యార్థులు, బిసి ప్రజానీకానికి సంబంధించిన సెంటిమెంట్స్‌ను గౌరవించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 10.10

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, ఇది చాలా కీలకమైన అంశం . దీనిలో ఎవరికీ భేధాభిప్రాయాలు లేవు. వాస్త వంగా ఈ ఇష్యూ కరెక్ట్ అయినప్పటికీ, కిషన్‌రెడ్డిగారు చాలా క్లారిటీతో మాట్లాడారు. మీద్వారా ప్రజలకు ఒక విషయం క్లియర్ చేయదలచుకున్నాను. ఈ జడ్జిమెంట్ అనేది సుప్రీంకోర్టులో ఉన్న ఇష్యూ. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్‌ను తీసుకు వచ్చిందో, కేవలం అది కేంద్రంలో ఉన్న ఇనిస్టిట్యూషన్సుకు సంబంధించిన అంశం అనే విషయం ప్రజలకు క్లియర్ చేయదలచు కున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రొవైడ్ చేస్తున్న రిజర్వేషన్సుకు వర్తించదు. కొంతమంది ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా మాకున్న శ్రద్ధ, వారి అభివృద్ధి గురించి ఈనాడు ఈ ప్రభుత్వానికి ఉన్న కాంగ్రెసు పార్టీకి ఉన్న కమిట్‌మెంట్ , మా ముఖ్యమంత్రిగారికి ఉన్న కమిట్‌మెంట్ ఇది అని చెప్పదలచుకున్నాను. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజుల రీఇంబర్స్‌మెంట్ విషయంలో నెక్స్ట్ ఇయర్‌నుండి శాచురేషన్‌కు తీసుకువస్తాము. గత రెండు సంవత్సరాలలో పెంచాము దానిని బట్టి అర్థం అవుతుంది. క్రీమీ లేయర్ ఇష్యూలో though it is mandatory, దానిని సాధ్యమైనంత వరకు ఆపి బిసిలకు వెసులుబాటు కలిగించే విధంగా నిర్ణయం తీసుకొని మా ముఖ్యమంత్రిగారు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి క్రీమీ లేయర్ అవసరం లేదు దానిని తీసివేయడానికి ప్రయత్నం చేయండని అన్నారు. As far as this House is concerned, రెజల్యూషన్‌కు ఎవరూ వ్యతిరేకము కాదు. This is the feeling of the Government and the whole House. సెంటిమెంట్స్ ఆఫ్‌ది హౌస్ రేపు అన్ని పార్టీల వారు ఢిల్లీ వెళ్లినప్పుడు చెబితే బాగుంటుంది. మా లా డిపార్ట్‌మెంట్ వారు ఈ రెండు రోజులలో ఇంటీరియమ్ జడ్జిమెంట్ చదువుకొని అక్కడున్న పరిస్థితులను చూసి అర్జున్‌సింగ్‌గారితో మాట్లాడి , ఆ తరు వాత అవసరం అనుకుంటే అన్నిటినీ ఇన్‌కార్పోరేట్ చేసుకుని we will be able to pass a better and more effective resolution.. ఫీలింగ్ నాకు ఉంది. ఎందుకంటే ఒక ఫార్మల్ రెజల్యూషన్ కంటే ఎలాగూ ప్రధానమంత్రిగారిని కలుస్తున్నారు కాబట్టి జడ్జిమెంట్ డీటెయిల్సు తీసుకొని వాటిని ఇన్‌కార్పోరేట్ చేసి కేంద్ర

ప్రభుత్వంతో మనం మాట్లాడి వారి స్పందన చూస్తాం కాబట్టి మూడవ రోజు అవసరమైతే రెజల్యూషన్ పాస్ చేయగలుగుతాము. రెజల్యూషన్‌కు కాంగ్రెసు పార్టీ విరుద్ధంగా లేదు. రిజర్వేషన్‌ను తీసుకువచ్చిందే యుపిఎ గవర్నమెంట్ . Let there not be any misapprehension. దీనిలో ఎవరికీ అనుమానాలు అక్కరలేదు. దీనిని రాజకీయం చేయకుండా అందరూ చెబుతున్నారు. మీ అందరికీ రిప్రజెంట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం పర్సనల్‌గా వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసిన మొట్టమొదటి ప్రభుత్వం మన ప్రభుత్వమే అవుతుంది. డెలిగేషన్‌లో ఎఫెక్టివ్‌గా ప్రజంట్ చేసి అవసరం అనుకుంటే రెజల్యూషన్ పాస్ చేద్దాము.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అందరి అభిప్రాయాలూ విన్నారు. Sir, there is a total unanimity in the entire House. ఇన్సిడెంటల్‌గా కాని అదర్‌వైజ్‌గా కాని అందరి ఫీలింగల్సు కూడా పూర్తిగా ఒకే విధంగా ఉన్నాయి. It was earlier decided that we all would go and represent the matter to the Prime Minister. ఆవిధంగా ఎటూ పోతున్నాము కాబట్టి డైల్యూట్ అయ్యే సమస్య లేదు. బాబ్లీ గురించి చెబుదాము. మనందరం వెళ్లి మనందరి ఫీలింగ్సు ఈ రోజు హౌస్‌లో ఎక్స్‌ప్రెస్ అయిన ఫీలింగ్సు చాలా గట్టిగా చెబుదాము. దీనితోబాటు మైనారిటీ వర్గాల రిజర్వేషన్సు విషయంలో కోర్టులో బాక్‌డౌన్ అయింది కాబట్టి మైనారిటీల రిజర్వేషన్ గురించి మాట్లాడి భారతదేశం అంతటా అమలు చేసేలా గట్టిగా ప్రయత్నం చేయమని మాట్లాడుదాము. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన కులాల రిజర్వేషన్సు దాదాపు భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఉంటే బ్రహ్మానందరెడ్డిగారు 1969లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ ఇతర రాష్ట్రాలలో ఇవ్వనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో ఇవ్వడం జరిగింది. 2004లో కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే దీనికి సంబంధించి వెనుకబడిన కులాలకు సంబంధించిన రిజర్వేషన్స్ ఇప్పించాలని ఒక దృఢతరమైన నిర్ణయంతో మొదలుపెట్టి ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమం మొదలు పెట్టాము. ఇంతకుముందు మా కిరణ్‌కుమార్ రెడ్డిగారు దీని గురించి చెబుతున్నారు. This is a baby of UPA Government.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

SRI YANAMAMALA RAMAKRISHNUDU : Sir, I am on a Point of Order.

MR. SPEAKER : First, let the Chief Minister complete his speech.

SRI YANAMALA RAMAKRISHNUDU : What is this Sir? నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పనివ్వండి. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయి మాట్లాడాను. వి హావ్ నో అబ్జక్షన్.

మిస్టర్ స్పీకర్ః మీరు వినండి. ప్రతి ఒక్క గౌరవసభ్యులు మీ మీ అభిప్రాయాలు చెప్పినప్పుడు, we confined ourselves to the point as to whether to take up the resolution or not. We all stressed the need to take up. We supported to need to take up a resolution. ఇవన్నీ అయ్యాయి కాబట్టి ఛీఫ్ మినిస్టరుగారు సమ్‌అప్ చేసి మాట్లాడుతున్నారు.

SRI Y RAMAKRISHNUDU : Sir, I am on a Point of Order. You should allow me to speak.

MR. SPEAKER: Yes, you are on Rule-302. You have also stressed the need to take up discussion. You have also mentioning that the reservation should continue. But here there is no deviation from the topic. The Chief Minister is also speaking on that point. The reason as to why the Chief Minister is mentioning all these things is, he is supporting the need to have reservation.

శ్రీ వై. రామకృష్ణుడుః ఇంటీరియమ్ జడ్జిమెంట్ గురించి మాట్లాడుతున్నాము. మధ్యలో బిసి వెల్ఫేర్ గురించి మాట్లాడడం ఏమిటి?

ఉ.10.20

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మా గౌరవ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పినట్లుగా యుపిఏ., ప్రభుత్వం 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కార్యక్రమాన్ని దృఢ దీక్షతో అమలుపరచాలని నిర్ణయం తీసుకొని అమలు పరుస్తున్న పద్ధతిని చెబుతున్నాను. దీని గురించి అంతకు ముందు కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో వున్న ప్రభుత్వాలు ఏ మేరకు పట్టించుకున్నవి, ఏ మేరకు వాళ్ల కార్యక్రమాలు చేశారు అనే విషయం నేను మరలా ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. 2004 సంవత్సరములో యుపిఏ., ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న కార్యక్రమాన్ని అంటే యుపిఏ., ప్రభుత్వానికి పుట్టిన బిడ్డను, ఇది మా బిడ్డ అని చూపించుకోడానికి చేతులలో పెట్టుకొని చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. మాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. మీరందరూ కూడా లాలించండి, రండి. మాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. కాని ఒక్కటే, ముస్లిం రిజర్వేషన్స్‌లో కూడా మాకే చిత్తశుద్ధి వుంది. వెనుకబడ్డ కులాలకు సంబంధించిన రిజర్వేషన్స్‌లో కూడా మాకే చిత్తశుద్ధి వుంది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన రిజర్వేషన్స్‌లలో కూడా మాకే చిత్తశుద్ధి వుంది. మీకు ఎక్కడ వుందయ్యా? Your Party belongs to upper castes of society.

(Interruptions from Sri G. Kishan Reddy )

కిషన్ ఇట్లా మాట్లాడితే ఎట్లా నువ్వు?

( అంతరాయం )

మీరు ఎందుకు మాట్లాడుతారు? అనవసరంగా మాట్లాడకండి. అంతకు ముందు ఐదు సంవత్సరములు వాజ్‌పేయి పరిపాలనలో ఎందుకు అమలుచేయలేదండీ ఈ రిజర్వేషన్‌లు? అంతకు ముందు ఐదు సంవత్సరములు వాజ్‌పేయి పరిపాలనలో ఈ రిజర్వేషన్‌లు అమలుచేసే కార్యక్రమాన్ని ఎందుకు చేయలేకపోయావు కిషన్? ఇవాళ బిడ్డనెత్తుకొనే కార్యక్రమాన్ని నువ్వు చేస్తున్నావు. ఎత్తుకో, మాకు అభ్యంతరము లేదు. బాగా లాలించు. ఏమి చేసినా కూడా అసలు ఆంధ్రప్రదేశ్‌లో మైనారిటీ వర్గాలకు ఇచ్చిన రిజర్వేషన్‌లకు గండి కొట్టే ప్రయత్నం చేసి, ఇది హైకోర్టులో, సుప్రీం కోర్టులో వాజ్యమాడుతుంది మీరు, మీ పార్టీకి సంబందించిన వారు కాదా అని అడుగుతున్నాను నేను. మీరు ఎందుకు మాట్లాడతారయ్యా?

శ్రీ జి. కిషన్ రెడ్డి (without mike) : మీరు మోసం చేశారు, మేము మోసం చేయలేదు. Yes, we are against to that. But, మీరు మోసం చేశారు, మేము మోసం చేయలేదు.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే రేపు అయితే మేము అందరమూ కూడా ఢిల్లీకి వెళ్లి, ఒకవేళ కిషన్‌రెడ్డి గారికి ఇష్టం వున్నా, లేకపోయినా బ్యాక్‌వర్డ్ క్లాసులకు సంబంధించిన రిజర్వేషన్‌లతోబాటు, మైనారిటీ వర్గాలకు ఇవ్వవలసిన రిజర్వేషన్‌లకు సంబంధించి కూడా చాలా గట్టిగా ప్రధానమంత్రి గారితో చెబుతాము. ఒకవేళ ఇంతలోపలనే దీనికి సంబంధించి నిన్న హైకోర్టు జడ్జిమెంట్‌కు సంబంధించి ఇంటీరియం జడ్జిమెంట్ పైన ఏదైనా రిజల్యూషన్‌ను అసెంబ్లీ చేయాలన్నా, లేక అసెంబ్లీలో చర్చ జరగాలన్నా మీరు న్యాయకోవిదులతో సంప్రదించండి. వారి అభిప్రాయాలు వినండి. టెక్నికల్‌గా ప్రాబ్లమ్స్‌లో

పడకూడదు అనే ఉద్దేశ్యముతో మేము చెబుతున్నాము తప్ప మరొకటి కాదు. భారత రాజ్యాంగం ప్రకారం అత్యున్నతమైన న్యాయస్థానం మనం చేసే పనిని తప్పులు పట్టకుండా వుండాలనేదే మా భావన. కాబట్టి మీరు టెక్ట్స్ తెప్పించుకోండి. సుప్రీం కోర్టులో నిన్న ఇచ్చిన జడ్జిమెంట్ టెక్ట్స్ తెప్పించుకోండి, న్యాయకోవిదులతో సంప్రదించండి. రిజల్యూషన్ పాస్ చేయడానికి గాని, చర్చించడానికి గాని ఏ విధమైన అభ్యంతరమూ లేదని చెప్పి మీరు అభిప్రాయపడితే ఆ అభిప్రాయం ప్రకారం పోవడానికి మేము సిద్ధముగా వున్నాము. మీరు ఎప్పుడు ఆ విధమైన కార్యక్రమాన్ని చేస్తే అప్పుడు చేద్దాము. ఇంతలోపల మిగిలిన కార్యక్రమాలు జరిపించే ప్రయత్నం చేయమని కోరుతున్నాము.

MR. SPEAKER : Let me explain. నర్సింహయ్య గారూ, దేవేందర్ గౌడ్ గారూ ఒక్క నిమిషం.

శ్రీ నోముల నర్సింహయ్య ః జ్యూడీషియల్ ఆర్డర్ ఇది, it is not the final judgement.

MR. SPEAKER : As far as the resolution is concerned, తీర్మానం మువ్ చేయడంలో కూడా ప్రభుత్వానికి, మీకు గాని, ఎవరికీ కూడా ఏ విధమైన అభ్యంతరమూ లేదని స్పష్టం చేశారు. Now, the question is, ఈ తీర్మానం కంటెంట్స్ కోర్టు స్కోప్‌లో రాకుండా మనకు వున్న పరిధిలో ఏ విధంగా టేకప్ చేయాలనే ఇస్యూ వుంది. That is the issue. .With regard to the issue of reservation, unanimity was there from all sides. Now, the matter is before the Chair. Let me first go through the procedure and let me examine the aspect in detail. Then I will come back to the House in a short while.

(Interruptions)

I have to go through the procedures. Going by the mood of the House and the spirit of the discussion and with the limitations what we have and not getting entangled in Constitutional matters, I will examine the aspect in detail and come back to the House. Kindly co-operate. That is what I said.

( Interruptions from TDP and TRS Party Members)

I am not disputing your claim. దేవేందర్ గౌడ్ గారూ, ఇప్పుడు మీరు దీనిలో మాట్లాడుదురండి, దయచేసి వినండి. You will be given an opportunity. First of all, listen to me. I do not know as to why you are getting emotional. ఇప్పుడు లీడర్ గారు మాట్లాడారు. You see, kindly understand. మీకు ఇస్తామండి. You will get an opportunity. ఇది మీకు పెద్ద ఆపర్చూనిటీ. You will be given an opportunity. But first let me set the record straight.

First, I will request all the Members to kindly resume their seats. On the resolution, there is a unanimity. Definitely the matter is before the Chair. Article-211 of the Constitution has been quoted. All these aspects are before me. I have to examine all these aspects and should think of best possible way. Then I will come back to the House. Then you will certainly be given an opportunity.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః ఖచ్చితంగా మాకు ఒకసారి అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER : But only to facilitate the Chair. First, all the Members may kindly be seated. Vijaya Rama Rao garu, what I am say. మీరందరూ కూడా దీనిని మూవ్ చేయవచ్చు అని అన్నారు. కాన్స్టిట్యూషన్‌లోని ఆర్టికల్ 211ని కోట్ చేశారు. First, let me examine all these aspects.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను ఎవరినీ విమర్శించడానికో, ఇబ్బంది పెట్టడానికో కాదు. హౌస్‌లో చాలాసేపటి నుండి డిస్కషన్ అవుతుంది. ఒక రెండు, మూడు విషయాలు హౌస్ దృష్టికి తీసుకురావాలని నాయొక్క ఉద్దేశ్యము. చాలా మంది మిస్ అవుతున్నారు ఈ విషయాన్ని అని తమరి ద్వారా హౌస్ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు అడుగుతుందేమో పిల్లలు చదువుకోడానికి ఒక అవకాశం గురించి. దానికి ప్రభుత్వపరంగా ఒక ఫెసిలిటేషన్ చేసే ప్రయత్నం జరుగుతూ వుంటే, సుప్రీం కోర్టు వారు స్టే చేశారు. మేము ఆ యొక్క లీగాలిటీ పైన, ఆ యొక్క స్టేకు సంబందించిన ప్రొసీజర్స్ పైన కాదు. ఒక్క విషయం, వాళ్లు చేసిన కామెంట్ పైన, దాని పరిణామాలు ఏ విధంగా వుండబోతున్నాయి, ఎందుకు ఈ రోజు చట్టసభలో మాట్లాడవలసిన అవసరం వున్నదో, ఎందుకు ఈ యొక్క చట్టసభ తన అభిప్రాయాన్ని తెలియజేయవలసిన అవసరం వుందో నేను చెప్పాలనుకున్నాను. ఈ రోజు వాళ్ల జడ్జిమెంట్ ఇస్తూ సుప్రీం కోర్టు ఒక విషయం చెప్పింది. రాజ్యాంగములో ఎవరి పరిధి వారికి చాలా స్పష్టంగా వుంది. చట్ట సభలకు వాటి పరిధులు చాలా స్పష్టంగా వున్నాయి. అదే విధంగా న్యాయస్థానాలకు వాటి పరిధులు చాలా స్పష్టంగా వున్నాయి. ఒకరి పరిధిలో ఒకరు రాకూడదు అనే విషయం చాలా స్పష్టంగా వుంది.

ఉ.10.30

కాని ఈనాడు అత్యున్నతమైన న్యాయస్థానం దానిపై స్టే విధించింది. స్టే విధించి ఊరుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. స్టే విధించి ఒక విషయాన్ని మనందరికీ స్పష్టంగా చెప్పారు. మీరు ఓట్ల కోసం ఇలాంటి పాలసీలను అడాప్ట్ చేస్తున్నారని చెప్పడం జరిగింది. నంబర్ వన్ కామెంట్ ఆఫ్ ది జడ్జ్ ఈజ్..... మీరు ఓటింగ్ కోసం ఈ విధమైన రిజర్వేషన్స్ చేస్తున్నారని చెబుతున్నారు. ఇక రెండవది..... అమెరికన్ కోర్టు యొక్క కొటేషన్స్ ఆయన ఇస్తూ ఒక మాట చెప్పారు. The United State's Supreme Court decision..

(At this stage, the mike was withdrawn to the Hon'ble Member)

మిస్టర్ స్పీకర్: దేవేందర్ గౌడ్ గారూ, దయచేసి ఒక మాట వినండి. Why I am trying to enlighten you .....

(INTERRUPTIONS)

Will you please listen to me? మీ ఒపినియన్ పైన కాని, ఆయాస్పెక్ట్‌లో కాని రెండో అభిప్రాయం లేదు. Everybody expressed the same view. రిజల్యూషన్ కూడా మూవ్ చేయాలనే దాని గురించి they have quoted some Articles from the Constitution. They have enlightened me on the rules and procedures and finally they have left the matter to me. మనకున్న పరిధిలో what is the best possible way అనే మాట చెప్పారు. I will examine it and come back to the House. Beyond that, to facilitate the chair, if there is anything you please add. Everybody is supporting of what you are saying. There is no second opinion on that.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌ః సార్, ఈ విషయం నేను కోట్ చేసేవాణ్ణి కాదు. గౌరవ మంత్రి గారు పూరిగా అర్థం చేసుకున్నట్లు లేదు. దాని యొక్క పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయి. ఎంత తీవ్రంగా ఆ పరిణామాలు ఉంటాయో దయచేసి అర్థం చేసుకోవాలని నేను కోట్‌చేస్తున్నాను. అదేవిధంగా ఇప్పుడు హౌస్‌ను అడ్జర్న్ చేయండి. ఇంతకంటే ఇంపార్టెంట్ ఇష్యూ ఇంకొకటి లేదు. కావాలంటే ఆ టైంలో మనం ఏరూపంలో రిజల్యూషన్ తీసుకురావాలనే దానిగురించి డిస్కస్ చేసి ఒక నిర్ణయం తీసుకొని మళ్లీ ఇక్కడికి రావాలని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి గారు రిజర్వేషన్స్ గురించి మాట్లాడుతున్నారు. యు.పి., బీహార్, మొత్తం నార్త్ ఇండియానే కాదు మొత్తం భారత దేశంలో మీరు చేస్తున్న పాపాల ఫలితాలను అనుభవిస్తున్నారు. ఈనాడు ఆ సెక్షన్ ఆఫ్ పీపుల్‌కు ..... వెనుకబడిన తరగతులకు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు ...... చెందిన ప్రజలు ఈనాడు చైతన్యమై మీకు బుద్ధి చెపుతూవుంటే మీరు ఈనాడు ఏదో రకంగా ఈ మాత్రమైనా చేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాళ్ల మీద ప్రేమతో ఎన్నడూ చేయలేదు. కనీసం దానినైనా కరెక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేయకుండా న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని మళ్లీ ఆ వర్గాల ప్రజలకు అన్యాయం చేయకుండా చూడాలి. ఈనాడు చట్టసభలన్నీ కూడా దానిని తీవ్రంగా ఖండించాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో ఈవెన్ న్యాయస్థానాల పరిధిని కూడా మీరు మించి పోకూడదని, పొలిటికల్ డెసిషన్స్ మాని, మేం చేసే కార్యక్రమాలని మీరు పరిధి దాటి ప్రశ్నించడానికి వీలు లేదని మనం వారికి తెలియజెప్పవలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ః దేవేందర్ గౌడ్ గారూ, your views are well taken. Now, we will leave it here. I will examine the whole thing, please sit down.

DR. G. VIJAYARAMA RAO: What is obstructing the Government for moving the Resolution?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః సార్, ఈరిజర్వేషన్ల అంశంపై ఎవరు మాట్లాడినా ఎవరికి కూడా విభేదాలు లేవు. అందరు కూడా ఈ రిజర్వేషన్స్ ఉండాలనేవిధంగానే, వాటికి అన్ని పార్టీలు బద్దులమై వున్నామనే మాట చాలా స్పష్టంగా చెప్పారు. రేపు ఢిల్లీకి పోయినప్పుడు ప్రైమ్ మినిస్టర్ గారితో అన్ని రాజకీయ పార్టీల వాళ్లం కూడా తప్పకుండా మాట్లాడదాము. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఏవిధమైన భంగం వాటిల్లకుండా మాట్లాడతామనే విషయాన్ని కూడా చెప్పడం జరిగింది. ఇక రెండవ విషయం..... తీర్మానం ఎప్పుడు పెట్టాలనే దానిలో కూడా అన్ని పార్టీలు కూడా ఇప్పుడే పెట్టాలని, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా లీగల్‌గా ఎటువంటి పొరపాటు మనమై మనం చేయకుండా చేయాలని, గతంలో అనేక సందర్భాలలో కోర్టుల్లో వున్న అంశాల గురించి మాట్లాడితే సబ్‌జుడిస్ అవుతుందని, వద్దని చాలా సందర్భాలలో ఈ అసెంబ్లీలోనే మాట్లాడుకున్నాము. అందుకోసమే ఒకింత ఆలోచన చేయవలసివుందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. మీకు వదిలాం సార్..... మీరు స్టడీ చేయండి. మీరు ఫైనల్‌గా న్యాయకోవిదులతో మాట్లాడి నిర్ణయిస్తే దానికి మొత్తం హౌస్ కట్టుబడివుంటుంది. అది ఒక విషయం ...... ఇక రెండో విషయం...... దేవేందర్ గౌడ్ గారు పరోక్షంగా ఏదో మాట్లాడడానికి ప్రయత్నం చేశారు. సార్..... మేం బ్యాక్‌వర్డ్ క్లాస్ రిజర్వేషన్స్‌కి కాని, వారి సంక్షేమానికి కాని బద్దులమై వున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దాని గురించి మాలో ఒక్కరికి కూడా వెంట్రుకవాసి పక్కకు పోయే సమస్య లేదు. మీరు కూడా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి కమిట్ అయివున్నామని అంటున్నారు నేను ఒకటే కోరుతున్నాను. మీ విచక్షణకే వదులుతున్నాను. ఈ రోజు మా పార్టీకి సంబంధించి ముఖ్యమంత్రిగా డాక్టర్ రాజశేఖర రెడ్డి గారున్నారు. పిసిసి అధ్యక్షులుగా వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి ఉన్నారు. (మైకు కట్ అయింది)

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, we will leave it here.

(INTERRUPTIONS)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు (అనుబంధము–1)

It is already, half past ten' o clock. All the questions are deemed to have been answered.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః సార్ నేను వేరే విషయం మాట్లాడడం లేదు. బీసీల గురించే మాట్లాడుతున్నాను..... మీరు కూడా ఒక మంచి సిగ్నల్ పంపాలంటే..... తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంటు టి డి ఎల్ పి లీడరు ఒక్కరే ఎందుకుండాలి? దేవేందర్ గౌడ్ గారికి ఏదో ఒకటి ఇస్తే బాగుంటుందని నేనంటున్నాను సార్...... దాని గురించి మీ అభిప్రాయం చెప్పండి......

MR. SPEAKER: One minute Minister Garu. I have an announcement to make.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to **167** Starred Questions, **35** Un-starred Questions and **56** Short Notice Questions, which were not included in the lists till 30-03-2007 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice under Rule 74 and 304, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కొంతమంది స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు.)

ఏమిటండీ? ...... ఏమిటి మీ ఆవేదన......... ఆల్ ది క్వశ్చన్స్ ఆర్ డీమ్డ్ టు హ్యావ్ బీన్ ఆన్సర్డ్ అని అనౌన్స్ చేసేటప్పుడు కొన్ని పద్ధతులుంటాయి. ఆ పద్ధతుల ప్రకారం వాటిని చదివి వినిపించాలి. This is the procedure and practice. ఈ రోజు లాస్ట్ డే...... క్వశ్చనవర్ తరువాత అన్నీ చదివి వినిపించాలి. నేను చదివి వినిపిస్తున్నాను. దానిలో ఇబ్బంది ఏముంది? What is this, I do not understand?

(INTERRUPTIONS)

The House is adjourned for fifteen minutes tea break.

(Then the House adjourned at 10.37 a.m., for fifteen minutes tea break)

(The House re-assembled at 12-45 pm with the Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Report of the Andhra Pradesh Information Commission for the period from 15.11.2005 to 31.12.2006, as required under Section 25(4) of the Right to Information Act, 2005.

2. A copy of the Report of Sri Justice A. Venkatarami Reddy (Retd. Judge) High Court of Andhra Pradesh appointed as Commission of Inquiry on the specific cases of lease, sale/alienation of Endowment lands and orders passed directing the Executive Officers/Trustees to enter into compromises under the Endowments Act, 1987 together with the Memorandum of Action Taken Report thereon, as required under Section 3 of the Commissions of Inquiry Act, 1952.

3. A copy of the Notification issued in G.O.Ms.No.6 Animal Husbandry, Dairy Development and Fisheries (Fish.II) Department, dated 10th January, 2007, as required under Section 29(1) of the Andhra Pradesh Aqua-culture seed (Quality Control) Act, 2006.

4. A copy of the 31st Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2003-04, in compliance with Sction 619-A (3) of the Companies ACt, 1956.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2006, as required under Clause (2) of Article 151 of the Constitution of India.)

6. A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Receipts) for the year ended 31st March, 2006, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

7. A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

## సమితుల నివేదికల సమర్పణ

**1.** మహిళా శిశు సంక్షేమ సమితి నివేదిక సమర్పణ

SMT. V. SUNITHA LAXMA REDDY: Sir, I beg to present::

"The Second Report of the Committee on Welfare of Women and Children (2004-2007)."

**2.** అనుసూచిత వర్ణముల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ

SRI N. SUBRAHMANYAM: Sir, I beg to present:

"The Second Report of the Committee on Welfare of Scheduled Castes (2006-2007) on the implementation of Rule of Reservation in services for Scheduled Castes and filling up of back log posts in Government offices and review on implementation of welfare schemes taken up for the benefit of Scheduled Castes."

**3.** వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ

SRI M. HANUMANTHA RAO: Sir, I beg to present:

"The Second Report of the Committee on Welfare of Backward Classes (2006-2007)."

MR. SPEAKER: Reports presented.

Before adjourning the House, I sought the opinion of the Hon'ble Members and the Hon'ble Members while expressing their views stated not only on the issue of reservations but also on other aspects of how this House could help in facilitating the Government of India to take up the matter; and also requested me to examine the issue after hearing the views of the entire House. The Government has also come forward to come out with a Statement, but they have asked me to examine whether it has any implications. So, I have gone through the entire proceedings of the House and also the views expressed by the Hon'ble Members; and have also seen the legal aspects. I need not reiterate them as this House has the highest respect and regard towards the Hon'ble Courts and at the same time this House has expressed its views on the sentiments pertaining to certain sections of the Society. So, keeping all these facts in view and within the limit which the House has, pertaining to this particular issue, I have advised the Government to move a Resolution, but at the same time I would also like the Hon'ble Members that - ఈ సబ్జెక్టుపైన మాట్లాడిన సందర్భంలో మీరు మీ అభిప్రాయాలు సభ దృష్టికి తెచ్చారు కాబట్టి we will limit only to the resolution and then take up Agenda. మీరు మాట్లాడినప్పుడు మీరు మీ అభిప్రాయాలు స్పష్టంగా వ్యక్తంచేశారు. Now, we will limit only to the resolution and after that we can take up the Appropriation Bill. I would request the Hon'ble Members to kindly keep these in view.

SRI AKBARUDDIN OWAISI: Sir, what about Minority Reservation?

MR. SPEAKER: While expressing your views, you have also made a mention of the reservation for Minorities. The Chief Minister has also referred to it. I request the Chief Minister to move the Resolution.

## ప్రభుత్వ తీర్మానములు

## ఒ.బి.సి. రిజర్వేషన్ మరియు ముస్లిం రిజర్వేషన్ గురించి

Dr.Y.S.RAJASEKHAR REDDY: As per your direction and advise without going into the interim order of the Hon'ble Supreme Court and as has been reiterated by you about our having the highest regard and respect for the Courts నేను వాటి జోలికి పోకుండా మరలా కూడా మనవి చేస్తున్నాను. రేపు సాయంత్రం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లినప్పుడు ఈ రెండు విషయాలను గురించి అనగా ఓబీసీ రిజర్వేషన్ల గురించి మరియు మైనారిటీలకు రిజర్వేషన్ల గురించి ప్రత్యేకంగా ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకవస్తాను. And, in the meantime, as per your advice, I request the House to unanimously pass these two Resolutions - one on OBC Reservation and another on Minority Reservation.

I beg to move:

"That this House unanimously resolves to support the initiatives taken by the Government of India in respect of Reservation for the Other Backward Classes and also resolves to request the Government of India to take all steps necessary for its expeditious resolution."

MR. SPEAKER: Motion moved.

మ. 12.50

DR. Y.S. RAJASEKHARA REDDY: With your permission, I beg to move the following Resolution:

“This House resolves to request the Government of India to take all appropriate measures for reservations to the socially and educationally backward muslims.”

MR. SPEAKER: Motion moved.

DR. Y.S. RAJASEKHARA REDDY: I request the Members to pass the Resolution.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO THE OPPOSITION PARTIES)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఏముంది సార్ దీనిలో?

(అంతరాయం)

MR. SPEAKER: I have already made it very clear. I have already appealed to the Hon’ble Members. We will leave it here.

ఇప్పుడు మీరు మొదలు మాట్లాడినప్పుడే మీ మీ అభిప్రాయాలు చాలా క్లియర్‌గా చెప్పారు. Keeping in view the limitations that we have, we have confined just to the Resolution. We will leave it here. I request the Hon’ble Members to pass it unanimously.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- సర్---

మిస్టర్ స్పీకర్:- మీరు రిజల్యూషన్ కావాలన్నారు. ఆ రిజల్యూషన్‌ను నేను ఉన్న లిమిటేషన్స్‌లో we have asked them to go ahead like this. Now, we will leave it here Ramakrishnudu Garu.

SRI Y. RAMAKRISHNUDU: We are entitled to express the views on the Resolution moved by the Government.

MR. SPEAKER: I have made an appeal earlier. I am not disputing that. You are definitely entitled to express your views. But the only thing, which I have made very clear in the beginning itself was that most of the expressions have already come forward.

SRI Y. RAMAKRISHNUDU: That is different. The Resolution is proposed by the Government. We are entitled to express our views on the proposed Resolution. What is wrong in it?

MR. SPEAKER: When you informed me earlier itself, you said we would have a Resolution moved unanimously. You are well versed with this. Because of the limitations, I have told this.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మాకు కాపీ అయినా చూపించవచ్చు కదా?

SRI Y. RAMAKRISHNUDU: Only white paper. దానిలో ఏమీ లేదు.

మిస్టర్ స్పీకర్:- ఉన్న స్పిరిట్‌ను బట్టి చేశాను. What is your suggestion on that? Be very brief please.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మేము ఎక్స్‌పెక్ట్ చేసింది ఇందులో ఏమీ లేదు. ఉదయం 8.30 గంటలకు మనం ఇక్కడ రెయిజ్ చేశాము. ఇప్పటికి దాదాపు 4.30 గంటల పైనే అయింది. అధ్యక్షా, ఇందులో మీరు చూస్తే ఏముంది? ఏమీ లేదు. First of all, మీరంతా ఇక్కడ హౌస్‌లో కూర్చుని తీర్మానమే పాస్ చేయకూడదని మీరు మాట్లాడారు. ఇదే మాదిరిగా తమిళనాడు హౌస్‌లో తీర్మానం పాస్ చేశారు. అందులో మీరు చూస్తే చాలా స్పష్టంగా ఉంది. ఇక్కడ మీరు లీగల్ అంటున్నారు. నాకైతే లీగల్ పాయింట్లేమీ అర్థం కావడం లేదు. నేను లీగల్ ఎక్స్‌పర్ట్‌ని కాదు. ముఖ్యమంత్రి గారు లీగల్ ఎక్స్‌పర్ట్ అయితే నాకు తెలియదు. తమిళనాడు అసెంబ్లీలో పాస్ చేసిన తీర్మానం చూస్తే ఇమీడియట్‌గా పార్లమెంట్‌ను సమన్ చేసి, పార్లమెంట్‌లో చర్చించి ఈ సంవత్సరం ఏవైతే రిజర్వేషన్స్ పెట్టారో ఆ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా యాక్షన్ తీసుకోమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని డిమాండ్ చేస్తూ రిజల్యూషన్ పెట్టారు. మీరు పెట్టింది చూస్తే ఇందులో ఏమీ కనపడడం లేదు. Just like ఒక white paper తప్ప. దీనిని బట్టి చూస్తే మీ కమిట్‌మెంట్ ఎక్కడా లేదనేది అర్థం అవుతుంది. ఎందుకు మీ కమిట్‌మెంట్ లేకుండా దీనిని హెజిటేట్ చేస్తున్నారు? ఈ హౌస్‌లో ఇంత చర్చ ఎందుకు జరిగింది? తమిళనాడులో అయితే వారు half-an-hour లోనే వారు తీర్మానం పాస్ చేశారు. మీకు ఏమిటి అభ్యంతరం? నేను ముఖ్యమంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను.

MR. SPEAKER: Are you seeking any amendment to that?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వినండి అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు mood of the House చూశారు. మెంబర్స్ ఆందోళన చూశారు. ప్రతి ఒక్కరి ఆందోళనలో అన్ని పార్టీలు వారి యొక్క ఆలోచనలు ఏకగ్రీవంగా చెప్పారు. ఓ.బి.సి లకు సామాజిక న్యాయం జరగాలి. సామాజిక న్యాయం జరగాలంటే విద్యాప రంగా వారికి ప్రాధాన్యత రావాలి. రిజర్వేషన్స్ అమలు జరగాలి. నేను ముఖ్యమంత్రి గారిని అడిగేది గవర్న మెంట్ ఆఫ్ ఇండియాని పార్లమెంట్ని సమన్ చేయమని ఆ విధంగా సమన్ చేసి డిస్కస్ చేయాలి. అందులో కూడా మీరు చూస్తే కోర్టు కూడా కొన్ని అబ్జర్వేషన్స్ చేశారు. ఆ అబ్జర్వేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కొన్ని ---

MR. SPEAKER: Please listen to me. Chandrababu Naidu Garu, one minute. Kindly listen to me. I have a suggestion here. దయచేసి ఒక్క నిముషం వినండి. చంద్రబాబు నాయుడు గారూ. ఇప్పుడు సుమారు రెండు గంటలు ఈ హౌస్‌లో ఈ అంశం పైన చర్చ జరిగింది. Nobody is disputing it. But there are certain limitations of the House. As far as this subject is concerned, there is unanimity. But on the judgment aspect, we cannot get into those issues at this point of time. The rules and practices are very clear. Without going into that, you left it to the Chair. తప్పనిసరిగా కావాలి అన్నారు. గవర్నమెంట్, మీరు అంతా అంగీకరించారు కాబట్టే ఈ తీర్మానం మూవ్ అయింది. మూవ్ అయిన తరువాత on the resolution, if there is any suggestion, kindly be brief. Let us not talk on judgments here.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- సామాజిక న్యాయం తప్పనిసరిగా జరగాలని చెప్పాము. Government of India to take all appropriate measures అన్నారు.
ఏమి ఇనీషియేటివ్ తీసుకున్నారు అధ్యక్షా, వాళ్లే తప్పు చేశారని సుప్రీం కోర్టు చాలా కరక్టుగా చెప్పారు. అలాంటి పరిస్థితులలో ఇనీషియేట్ చేస్తున్నారు కాబట్టి మేము సపోర్ట్ చేస్తున్నాము అని వేగ్‌గా మాట్లాడడం కరక్టు కాదు. ఒకటే మేము మాట్లాడేది. ముఖ్యమంత్రి గారు మీరు రిజల్యూషన్ చేయండి. మీరు ఆలోచించు కోండి. తమిళనాడు తీర్మానం పాస్ చేశారు. వాళ్లు పాస్ చేసింది చాలా స్పష్టంగా ఉంది. పార్లమెంట్‌ను సమన్ చేయమన్నారు. ఈ సంవత్సరం రిజర్వేషన్స్ ఏమన్నా అయితే వాటిని కాపాడే విధం గా తీర్మానం పెట్టమ న్నారు. మనం కూడా ఆ విధంగా తీర్మానం పెట్టి పంపిస్తే దాని వల్ల ఒక ఇది ఉంటుంది. మేము మిమ్ములను కోరింది ఒక్క తీర్మానమే కాదు. దీనిపైన చర్చిద్దాము. ఈ హౌస్‌లో రాజకీయ పార్టీలు ఏ ఏ స్టాండ్ తీసుకుంటు న్నాయో ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

MR. SPEAKER: All parties are unanimous on this. దీనిలో రెండవ అభిప్రాయం లేదు. ముఖ్యమంత్రి గారు కావాలి అనే మాట చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- యునానిమస్‌గా లేరు. ఫైనాన్స్ మినిస్టర్ గారిని చూస్తే ఎంత అడ్డు పడ్డారు అధ్యక్షా? టెక్నికల్ పాయింట్స్ అన్నీ చెప్పారు. ఇప్పుడు టెక్నికల్ పాయింట్స్ అన్నీ పోయి ఒక తీర్మానం ఒక వైట్ పేపర్లో - ఈ తీర్మానం చూస్తే ఏమన్నా మీనింగ్ ఉందా దీనిలో? ఏమన్నా పర్పస్ ఉందా?

MR. SPEAKER: Yes, what is your amendment to the Resolution? Do you have any amendment for the Resolution?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను అందుకే చెప్పాను. నేను ముఖ్యమంత్రి గారిని కోరింది - ఈ ఎమెండ్ మెంట్ మార్చండి. పార్లమెంట్‌ను సమన్ చేయమని ఈ హౌస్ ద్వారా రిక్వెస్ట్ చేద్దాం. ఈ సంవత్స రమే రిజర్వేషన్స్ అమలు అయ్యే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాంటి చర్యలు తీసుకోవడానికి Government of India ని డిమాండ్ చేద్దాము. ఆ విధంగా ముందుకు రమ్మని ముఖ్యమంత్రి గారిని కోరుతు న్నాను.

శ్రీ ఇ. రాజేందర్:- అధ్యక్షా, సుప్రీం కోర్టు తీర్పు ఒ.బి.సి ల పట్ల వ్యాఖ్యానించిన తీరు నిజంగా దురదృష్ట కరం. ఎంత కించపరచే పద్ధతిలో ఇవ్వాళ చట్ట సభలు ---

MR. SPEAKER: In the morning also, I have made it very clear that we cannot comment on the court. I am reiterating once again that all the records will be examined. Whatever aspect does not permit such discussion in the House will be expunged after consulting the Members.

(అంతరాయం)

SRI T.DEVENDER GOUD: I just want one clarification from the Speaker.

MR. SPEAKER: Yes, what is your clarification?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- కొద్దిగా అందరమూ ఆలోచన చేయవలసిన అంశం ఒకటి అడుగుతున్నాను అధ్యక్షా. స్పీకర్ గారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. రాజేందర్ గారు చెప్పే దానిలో objectionable point ఏమీ లేదు దానిలో. Because ఈ రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి వ్యవస్థలకు ఏ ఒక్క వ్యవస్థకైనా సరే వాటి లిమిటే షన్స్ రాజ్యాంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. కానీ సుప్రీం కోర్టు జడ్జ్ తన యొక్క లిమిటేషన్స్ దాటి ఈనాడు చట్ట సభలో రాజకీయ పార్టీలు ఓట్ల కోసం చేస్తున్న పరిస్థితి అని చెప్పారు ఒకటి.

(అంతరాయం)

Yes. I am not commenting. I have every right as the Legislator of the House to express my opinion.

Sir, you allow me for a minute. వారు ఈనాడు రాజకీయ పార్టీలు అన్నీ వోట్ల కోసం చేస్తున్నారు అని ఒకటి అన్నారు. అమెరికన్ కాన్‌స్టిట్యుషన్‌ను చేస్తూ you must know అక్కడున్నటువంటి జాతులను, ఇక్కడ ఉన్నటువంటి కులాలను వ్యత్యాసం లేని పద్ధతిలో వారు కోట్ చేసినారు. కనుక it is our right. అన్ని రాజకీయ పార్టీలు చట్టసభలలో శాసన కర్తలకు ఖచ్చితంగా ఇది రాజకీయ పరిస్థితి ఏమిటి? సామాజిక పరిస్థి తుల గురించి వివరణ చేసి ఎందుకు చట్టాలు చేస్తున్నామో ఆ విషయాలను కూడా చెప్పవలసిన హక్కు మనకు ఉంది. అది రాజేందర్ గారు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు మీరు ఎలౌచేయాలి.

MR. SPEAKER: I will take care.

శ్రీ ఇ. రాజేందర్:- అధ్యక్షా, నాకు రెండు, మూడు నిముషాలు సమయం పడుతుంది. మీరు చెప్పిన దానిలో నేను ఏకీభవిస్తాను. కానీ మా మనోభావాలను దెబ్బతీసే పద్ధతిలో మాట్లాడిన తీరుకు మేము రియాక్ట్ అవుతున్నాము. ఒక్కటే విషయం. ప్రజలకు సంబంధించిన ఆకాంక్షలకు అనుగుణంగా పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ వస్తారు. ప్రజలకు సంబంధించిన ఏమైతే సమస్యలు ఉన్నాయో వాటిని తీర్చవలసిన బాధ్యత చట్టసభలకు ఉంటుంది. ఏది మంచో, ఏది చెడో, ఏది చేయకూడదో, ఏది చేయాలో నిర్ణయించుకునేది చట్ట సభలు తప్ప సుప్రీంకోర్టు కాదు. ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న చట్ట సభలో ఉన్న ప్రజాప్రతినిధులకు తప్ప ---

MR. SPEAKER: Let us leave it there. You speak on the Resolution.
మ.1.00

శ్రీ ఇ. రాజేందర్: ఈ రోజు ఎన్నికల కోసం చేశారు. చట్టసభలో ఎన్నికల కోసం ఓబిసి రిజర్వేషన్ పెట్టారా? అవగాహన లేదా? ఏది గొప్ప? చట్టసభ గొప్పదా, సుప్రీం కోర్ట్ గొప్పదా? సుప్రీం కోర్ట్ చేసిన నిర్ణయం ఏదయితే ఉందో అంటే వారు చాలా గొప్పవారు కావచ్చు. ఇంటర్‌ఫేర్‌కి ఆస్కారం ఉండవచ్చు. ఇలా మూడు వాదనలు క్వాలిటి అంతా పడిపోతుందనీ, ఎలక్షన్ కోసం ఇవి చేయబడ్డాయనే దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం ఆల్‌రెడి కేంద్రం 65 సంవత్సరాల తరువాత ఈవర్గాలకు ఇప్పటికి న్యాయం జరగడం లేదని నిర్ణయించుకున్న తరువాత వీరిని మెయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకురావాలనే భావనతో ఈ రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందితప్ప ఏదో రాజకీయాల కోసం తేలేదు. ఈరోజు బాధపడవలసినది అందరూ తలదించుకోవలసిన అవసరం ఏమంటే, అంబేద్కర్ ఆ రోజు రాజ్యాంగం వ్రాసుకొన్నప్పుడు 10, 20 సంవత్సరాలకి మొత్తం సమసమాజం ఏర్పడుతుందని చెప్పారు. తప్పకుండా సమీక్షించవలసిన అవసరం ఉంది. కానీ ఈ రోజు కూడా అనేక కులాలు మమ్ములను బిసి-డి నుండి ఏ కి మార్చాలని అంటున్నారు. ఇప్పటికి మమ్ములను ఓబిసిలో కలపాలనే రిప్రజెంట్ చేస్తున్నారు. రాష్ట్రంలో 93 కులాల్లో 60 కులాలపైన చట్టసభల మెట్లు ఎక్కని పరిస్థితి ఉంది. తప్పకుండా న్యాయం జరగవలసిన అవసరం ఉంది. ఏదో కొంత చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ కోణంలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంది. తప్పకుండా యునానిమస్‌గా కేంద్ర ప్రభుత్వం ఏ న్యాయం కోసం, ధర్మం కోసం ఆ చట్టం తెచ్చిందో దానిని తూ.చ తప్పకుండా అమలుచేయవలసిన బాధ్యత మన మీద ఉంది. అవసరమయితే రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉంది. నూరు కోట్ల జనాభా ఉంటే, 60 కోట్ల జనాభాకి సంబంధించిన అంశం కాబట్టి శాసనసభ ముందుకు పోతున్న తరుణంలో అనేక రంగాల్లో వారికి ప్రాతినిధ్యం లేదు కాబట్టి వారిని మెయిన్ స్ట్రీమ్‌లో కలపాలంటే, వారు ముందుకు పోవాలంటే, సమసమాజం రావాలంటే తప్పకుండా చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు మన ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం చేసిన దానిని తూ.చ., తప్పకుండా చేయవలసిన బాధ్యత ఉంది. అవసరమయితే రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం యునానిమస్‌గా తీర్మానం చేయడమే కాకుండా, వచ్చే సంవత్సరానికి అమలుచేసే విధంగా కూడా ఉండాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రులు అందరూ, కరుణానిధిగారు ఒక ప్రపోజల్‌ను సోనియాగాంధిగారికి పంపించారు. తప్పకుండా ఇందులో ఇంటర్‌ఫేర్ కావాలని మనమూ పాల్గొని న్యాయం చేయాలని చెప్పినప్పుడు కేవలం తమిళనాడు, పాండిచ్చేరి, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో ఇంక్లూడ్ అయ్యాయి. మన ప్రభుత్వం దానికి కాలేదు. అది బాధాకరము. ఇప్పటికయినా, క్రియేటివిటితో కూడిన రోల్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: చాలా సమయం తీసుకున్న తరువాత ఈ రోజు చేసిన రెజల్యూషన్ చూస్తే, కొండను త్రవ్వి ఎలుకను పట్టుకొన్నట్లు ఉంది. The House unanimously resolves to support the initiatives. It means, ఇప్పుడు వారేమీ ఇనీషియేషన్ స్టేజ్‌లో లేరా? అర్జున్‌సింగ్‌గారు నిన్న రియాక్ట్‌అయి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మనం ఒక చట్ట సభలో ఉండి రాజ్యాంగానికి సంబంధించిన మన ప్రజలకు సంబంధించిన మనోభావాలకు సంబంధించి ఆలోచించవలసిన అంశం, 50 శాతం మన ప్రజలకు సంబంధించిన భారతదేశ వ్యాప్తంగా షుమారు 100 కోట్లలో 50 కోట్ల మంది ప్రజలు ఎవరిదయాదాక్షిణ్యాల మీద బ్రతకడం లేదు. వారు పంపిస్తే చట్టసభలలో చట్టాలు చేస్తున్నాము. ఎవరెవరి కోసమో భయపడవలసిన పని లేదు. హౌజ్ సుప్రీమ్. ఈమధ్య కాలంలో మన లోక్‌సభ స్పీకర్‌గారు చాలా ట్రెమెండస్ రూలింగ్‌ని ఇచ్చారు. భారత రాజ్యాంగానికి సవరణ దొరిగింది. భారత రాజ్యాంగాన్ని, ఒక స్థాయిలో whether the Supreme Court is supreme or the Parliament is supreme. Our Constitution was amended. Parliament is the supreme అన్న సందర్భంగా......

MR. SPEAKER : I have allowed the Resolution keeping in view the scope which is available. Within the scope, let us limit to that.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను అదే చెబుతున్నాను. ఏమీ చెప్పకుండా ఉండడానికి ఈ స్థానంలో ఎందుకు? బయట మాట్లాడుకోవచ్చు. తమరి ద్వారా సభకు, మన ప్రజలకు తెలియచేయవలసిన బాధ్యత నా మీద ఉంది. సుప్రీంకోర్ట్ క్యాటగారికల్‌గా ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. Fair comment on judiciary is always permissible. నేను అన్‌ఫెయిర్‌గా మాట్లాడడం లేదు. Initiatives taken by the Government of India, నేను అనేదేమంటే, వారి స్టెప్స్ వారు తీసుకుంటున్నారు. పార్లమెంట్ యునానిమస్‌గా ఒక చట్టం చేసిన తరువాత ఒక తీర్మానం చేసిన తరువాత దానిని సుప్రీం కోర్ట్ ఛాలెంజ్ చేసింది. సుప్రీం కోర్ట్‌ది అలా తీసుకోవడానికి వీలు లేదని నా అభిప్రాయం. It is my fair comment. కాబట్టి అర్జంట్‌గా చేయవలసినది సుప్రీంకోర్ట్‌ని పార్లమెంట్ మొట్టమొదలు సెషన్‌ని సమ్మన్ చేసుకోవాలి. సెషన్ కండక్ట్ కావాలి. ఇవి చర్చించబడాలి. ఈ పార్లమెంట్ చేసిన దాని మీద సుప్రీం కోర్ట్ ప్రతీ అంశాన్ని ఏమీ అనరాదని కాదు. Nobody is above the Constitution.

MR. SPEAKER : Knowingly or unknowingly, if any Member comments, it is the duty of mine, as the Presiding Officer to go through the entire record and then, if need be, I need to expunge such things. You will be informed and that matter will be expunged.

శ్రీ నోముల నర్సింహయ్య: నా సబ్మిషన్ ఏమింటే, తమకు, తమ ద్వారా ఈ ప్రజలకి మేము చేసేది ఫెయిర్ కామెంట్. అన్‌ఫెయిర్ కామెంట్ కాదు. 50 శాతం మంది ప్రజలు అన్ని రకాలుగా అణచివేయబడి, అన్యాయానికి గురయిన వారికి సంబంధించిన 27 శాతం రిజర్వేషన్స్ ఇది. ఏదో దయాదాక్షిణ్యాల మీద, ఎవరూ ఇచ్చేది కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలనే దృఢ నిశ్చయంతో వామపక్షాలు వెంటబడిన తరువాత ఇప్పుడున్న యు.పి.ఏ., ప్రభుత్వానికి ఒక ప్రేరణ వచ్చింది. అర్జున్‌సింగ్‌గారు ఒక ప్రత్యేక తలంపుతో ఉన్నారు. నేను అప్రిషియేట్ చేస్తున్నాను. వారుచేసింది మనం చెప్పడం లేదు. పార్లమెంట్ ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పడంలో మన అభిప్రాయం తప్పు లేదు. ఇప్పుడున్న పరిస్థితిలో న్యాయవ్యవస్థ గురించి దానికి సంబంధించినంతవరకూ ఏమీ మాట్లాడడానికి వీలు లేదని ఈ రోజు ఉన్న పరిస్థితిలో అనుకోవడం సరయినది కాదు.

MR. SPEAKER : Where there is a scope to speak on that, you will be permitted. Where there is no scope, you will not be permitted. ఎక్కడ స్కోప్ ఉంది, ఎక్కడ లేదనేది తమకు తెలుసు.

శ్రీ నోముల నర్సింహయ్య: పార్లమెంట్‌ని సమ్మన్ చేయవలసిన అవసరం ఉందనే విధంగా మనం తీర్మానం ద్వారా చెప్పవలసిన అవసరం ఉంది. అప్పుడు ఇక్కడున్న ఈ పరిస్థితులలో ఇక్కడ పోయినసారి అకడమిక్ ఇయర్ పోయింది. దాని తరువాత పార్లమెంట్ మళ్లీ సెషన్‌లో ఈ బిల్లు వచ్చింది. యునానిమస్‌గా పాస్ అయిన తరువాత బ్రేక్ అయింది. దీనికి సంబంధించి పార్లమెంట్ సుప్రీమా లేక సుప్రీం కోర్ట్ సుప్రీమా? It should be decided by the Parliament. అది తెలియచేయవలసిన అవసరం ఉంది. ఈ జ్యోతిభాపూలె మాహాత్ముడు. ఎవరి కోసం ప్రేరణ ఇచ్చారు? మన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జగ్‌జీవన్‌రాం వీరంతా ఎవరి కోసం చేశారు. దళిత వర్గాల నుండ వచ్చిన బాబాసాహెబ్ అంబేద్కర్ అప్పుడున్న కష్టాలను, బాధలను తన అనుభవరీత్యా వ్రాశారు. అటువంటి స్థానం, న్యాయస్థానాలలో లేకపోవడం వల్ల నష్టం జరుగుతుంది. ఇక్కడ కాకుంటే ఎక్కడ చర్చించాలి? జ్యోతిభాపూలె ప్రేరణ, అంబేద్కర్ ఆలోచనా విధానం, వీటన్నింటిని అణగదొక్కపెట్టిన పాలకులు ఈరోజు పైన న్యాయస్థానాలలోకానీ, డిసీషన్ మేకింగ్‌లోకానీ 50 శాతం పైన ప్రజల అభిప్రాయాలు ఉండడం లేదనేది నా బాధ . పార్లమెంట్‌కి సంబంధించి, this House resolves to request the Government of India to take all appropriate measures for reservations to the socially and educationally backward muslims. ఎవరు వద్దంటున్నారు. దీనికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏ అఫెడవిట్ వేసిందో ఒకసారి సుప్రీంకోర్ట్‌లో చూడమనండి. దాని మీద చర్య తీసుకోవద్దని ఎవయా అనడం లేదు. కన్నీటిదుడుపుకు వరం ఇచ్చే ఈ రెజల్యూషన్ వల్ల ఏమీ ప్రయోజనం లేదు. ఎఫెక్టివ్‌గా సపోర్టింగ్‌గా బడుగు, పేద వర్గాల హక్కులను రక్షించే విధంగా ఉండవలసిన అవసరం ఉంది. కన్నీటి దుడుపు కోసం అయితే, ప్రజలు గమనిస్తారని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

మ.1.10

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాలకు సంబంధించి, ఒకటి రెండు అంశాలు దాంట్లో జోడిస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రధానంగా అత్యున్నతమైన చట్ట సభ మన దేశ పార్లమెంట్. పార్లమెంట్ ఏదయితే ఏకగ్రీవంగా తీర్మానం చేసిందో, ఏదయితే చట్టం చేసిందో దానిని సుప్రీంకోర్టు ఇంటెరిమ్ జడ్జిమెంట్ ద్వారా స్టే చేసింది. దీనికి సంబంధించి ఇవ్వాళ మనందరి అభిప్రాయం ఏమిటంటే, ఈ స్టే వల్ల రాబోయే అకడమిక్ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో రిజర్వేషన్ల అమలు నిలిచిపోతుందనే ఆవేదన ఉంది. కాబట్టి దానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి మన రిజల్యూషన్స్‌ల్లో మన యొక్క ఆందోళన, ఆవేదన అందులో ప్రతిబింబించాలి. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని సుప్రీంకోర్టు స్టే చేసింది. అంటే పార్లమెంట్ చట్టాల్ని స్టే చేసే అధికారం వాళ్లకు ఉన్నదా లేదా అనేది ఇంకొక భాగము. అయితే ఈ రోజు అనేది ఏమిటంటే, అవసరమయితే కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌ను తిరిగి సమావేశపరిచి పునరాలోచించుకోవాలి. దీనికి సంబంధించి సీరియస్‌గా రిజల్యూషన్‌లో స్పిరిట్‌ను పొందుపరిచే విధంగా ఆలోచన చేసి ఉండవలసిందని నేను అభిప్రాయపడుతున్నాను. అలాగే దీనికి సంబంధించి అభిప్రాయపడుతున్నది ఏమిటంటే, ఈ చట్ట సభల్లోనే ప్రజా ప్రతినిధులు మాట్లాడటానికి వీల్లేదు అంటున్నారు. అసలు చట్ట సభలు ఎందుకు ఉన్నాయి, చట్టాల్ని ఎందుకు చేస్తున్నాము? ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులకు సంబంధించి, ప్రజలకు సంబంధించి లా అండ్ ఆర్డర్ వంటి

అంశాలకు సంబంధించి చట్టాలు చేస్తున్నాము మనం. ఆ చట్టాల అమలు తీరును పరిశీలించేందుకు న్యాయ వ్యవస్థలు, ఇతర వ్యవస్థలు ఉన్నాయి. అందువల్ల చట్ట సభల్నే తప్పు పట్టే పరిస్థితి ఉండి, శాసనసభ్యులు మాట్లాడేందుకు అవకాశం లేదని అనడం అన్యాయంగా ఉంటుంది. చట్టాలు చేసే చట్ట సభల్లో ప్రజా ప్రతినిధులుగా ఉన్న మాకు తప్పనిసరిగా మాట్లాడేందుకు అవకాశం ఉండాలి.....

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడుతున్నారు కదా ఇప్పుడు.

శ్రీ చాడ వెంకట రెడ్డి : మనం చేసే చట్టాలు ప్రజల యొక్క మనోభావాలు ప్రతిబింబించేవిగా ఉండాలి. మీరు అంటున్నారు, sub judice అవతుంది, న్యాయ వ్యవస్థకు భిన్నంగా మాట్లాడకూడదంటున్నారు .....

మిస్టర్ స్పీకర్ : అవునండీ, ఆ జాగ్రత్త నేను తీసుకోవాలి. మీరు మాట్లాడుతుంటారు. కాని నేను జాగ్రత్తలు తీసుకోవాలి. మీరు నాకు ఆ బాధ్యత ఇచ్చారు, కాబట్టి దానిని నేను నిర్వర్తించాలి.

శ్రీ చాడ వెంకట రెడ్డి : మేము అనేది ఏమిటంటే, మనం చేసిన చట్టాల్ని అవసరాల్ని బట్టి మార్పులు చేసుకుంటున్నాము. ఎప్పుడో పది, ఇరవై సంవత్సరాల క్రితం చేసిన చట్టాల్ని, ఇప్పటి అవసరాల్ని బట్టి మార్చుకుంటూనే ఉన్నాము. రాజ్యాంగంలోని అధికరణాల్ని కూడా మార్పు చేసుకుంటున్నాము. అందువల్ల ఇటువంటి దశలో చట్టాల్ని మార్చుకునే అధికారం మనకు ఉంది. అయితే న్యాయవ్యవస్థలు ఇందులో జోక్యం చేసుకుంటున్నాయి. దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఉత్పన్నం అవుతున్న సమస్యల పరిష్కారం కొరకు అవసరమైన సందర్భాల్లో మన కేంద్ర ప్రభుత్వం , పార్లమెంట్ దీనిపైన సీరియస్‌గా ఆలోచించాలి. ఓ.బి.సి. లకు అన్యాయం జరగకుండా చూడాలని అభిప్రాయపడుతున్నాము.

అలాగే మైనార్టీలకు సంబంధించి నేను మొదట్లోనే స్పష్టంగా చెప్పడం జరిగింది. Socially and educationally backward Muslims కు రిజర్వేషన్స్ అమలుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలి. మనం చేసిన చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టేసింది. కాబట్టి యు.పి.ఏ. గవర్నమెంట్ మీద ఈ విషయమై ఒత్తిడి తీసుకుని, అమలు చేసే దానికి చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ. పక్షాన మేము కోరుతున్నాము.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, I really do not know as to what is to be said. I really fail to understand as to what is right and what is wrong. The Only one thing which I know is that two wrongs cannot make one right. Before going into the Resolution, it is a political compulsion that we have to support the Resolution which has been moved. But I would like to read out few lines from the Rule book. I would like to quote Page 1067 of Kaul and Shakdher.

"Under the Rules of Lok Sabha, any matter which is under adjudication by a court of law, having jurisdiction in any part of India cannot be raised in the House in any form, such as Questions, Adjournment Motions, Motions, Resolutions and Cut Motions."

You have the legal experts. The Government has the legal experts. The Government might have found out as to what is right and what is wrong.

MR. SPEAKER : They left the matter to me.

SRI AKBARUDDIN OWAISI : That is what I am saying. Legal opinion might have been received and a Resolution was drafted in this regard. As far as the OBCs. Resolution moved by the Hon'ble Chief Minister is concerned, on behalf of my Party, we fully support this Resolution and also the second Resolution which has been moved by the Hon'ble Leader of the House and the Chief Minister Dr.Y.S. Rajasekhara Reddy reaffirming his commitment for providing the reservation of 5% to the socially and educationally backward muslims. I fully support and also would like to come on record and say that this Government is really committed towards providing reservation to the muslims and we are really thankful to the Chief Minister on behalf of the total muslim community.

I pray to God…

اللہ سبحان تعالیٰ سے دعا ہے کہ ریزرویشن کے تعلق سے ریاستی حکومت بلخصوص مسٹر وائی۔ایس۔راج شیکھر ریڈی صاحب کی جانب سے جو جدوجہد کی جارہی ہے اس میں اُنہیں کامیابی وکامرانی عطا فرمائے۔ آخر میں یہ بھی ضرور کہوں گا کہ اپوزیشن لیڈر نے اپنی تقریر میں او۔بی۔سی۔ ریزرویشن کے تعلق سے کہے ہیں لیکن مائناریٹیز کے ریزرویشن کے تعلق سے ایک لفظ بھی اپنی تقریر میں نہیں کہے ہیں۔ افسوس کی بات ہے کہ مسلمانوں سے ہمدردی حاصل کرتے ہوئے Champion بننا چاہتے ہیں۔ آپ کس طریقہ سے بی۔جے۔پی۔ کی تائید کی' مودی کی تائید کی' آپ برسر اقتدار تھے عظیم اور عزیز کا انکاؤنٹر کردیا گیا۔ ہماری پارٹی کی جانب سے میں ان دو ریزولیشن کی بھرپور تائید کرتا ہوں۔

---

MR. SPEAKER : Mr. Owaisi while speaking has raised an issue and he also made a reference to Kaul and Shakdher about the practices. Even the Government, like I said, has left as also the entire House has left the matter to the Chair to take a view on that. So, keeping in view of the present situation, keeping in view of the limitations of the House and also respecting the other domains of the Constitution, we have asked the Government to move a Resolution in a way which only limits itself to a request to the Government of India. There is no question of entering into the other domains. There is no question of what you have said, not being taken in letter and spirit. But going by the discussions in the House and going by the limitations of the House, we have asked the Government to take up this matter.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఈ తీర్మానాన్ని కనుక ఒకసారి చూస్తే, "This House resolves to request the Government of India to take all appropriate measures for reservations to the socially and educationally backward muslims. " అధ్యక్షా, 5 శాతం రిజర్వేషన్ పోయింది. రిజర్వేషన్స్ సపోర్టు చేయమంటున్నారు. దానికి సంబంధించి ఈ పేపర్లో ఏముందో నాకయితే అర్థం కాలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టులో ఒక అఫిడవిట్ వేశారు. యు.పి.ఏ. కోయలేషన్ గవర్నమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామి.

మ.1.20

వాళ్లు వేసిన అఫిడవిట్‌లో చాలా స్పష్టంగా ఇది సాధ్యం కాదని అఫిడవిట్ వేశారు. దానిని అపోజ్ చేస్తూ వేశారు. అది ఒవైసీ గారికి అర్థం కావడం లేదు. ఒవైసీ గారు కాంగ్రెసు ప్రతినిధిగా తయారయ్యారు. వాళ్లు ఏం చెబితే దానికి బ్రహ్మాండంగా ఉందంటున్నారు. ఇది చాలా దారుణం. నేను ఒకటే కోరుతున్నాను. యు.పి.ఎ. గవర్నమెంటు అఫిడవిట్ వేసి, ఇది అడ్డంగా వేశారు, ఇది సాధ్యం కాదని దేనినైతే చెప్పారో, దానిని ఇమీడియెట్‌గా విత్‌డ్రా చేసుకోవాలని కోరాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, వీళ్లు గవర్నమెంట్ ఆఫ్

ఇండియాకు పంపించిన ప్రకారం మైనారిటీలకు రిజర్వేషను సాధ్యమని, యు.పి.ఎ. గవర్నమెంటు సుప్రీం కోర్టులో వేసిన అఫిడవిట్‌పై ఫైట్ చేసే విధంగా తీర్మానం పాస్ చేయండి. మేము సపోర్ట్ చేస్తాము. తప్పకుండా రిజర్వేషన్సు రావాలి. ఒకవేళ ఒవైసీ గారికి చాలా ఇంట్రెస్టు ఉంటే, ఉండనీయండి. మాకు బాధ లేదు. కాని మేము రిజర్వేషన్సుకు కట్టుబడి ఉన్నాం. 5 శాతం ఇవ్వమని చాలా స్పష్టంగా డిమాండు చేస్తున్నాం. కాంగ్రెసు పార్టీ, ఇక్కడ ఢిల్లీలో రెండు నాటకాలు ఆడలేరు. కావాలని మైనారిటీలను మోసం చేయలేరు. మీకు చిత్తశుద్ధి ఉంటే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదైతే అఫిడవిట్ వేశారో దానిని విత్‌డ్రా చేసుకుని, ఈ గవర్నమెంట్ సపోర్టు చేస్తూ, అఫిడవిట్ వేయమనండి.

రెండవ విషయం ఏమిటంటే, ఫస్టు రిజల్యూషన్ అయిపోయాక, రెండవ రిజల్యూషన్ మీద మళ్లీ మాట్లాడదామని అనుకున్నాను. ఇంతలోగా మిత్రులూ రెండూ కలిపి మాట్లాడేరు. ఒ.బి.సి.ల ఇష్యూ అయిపోయాక ముస్లిం రిజర్వేషన్సు గురించి మాట్లాడదామని అనుకున్నాము. అంతలోనే ఒవైసీ గారు దీనిని రాజకీయం చేస్తున్నారు. నాకు అబ్జెక్షను లేదు. వారు ఈ తీర్మానం బాగుందని అనుకుంటే ప్రజలే మీకు తీర్పు చెబుతారు. ఊరికే అనవసరంగా పొగడాలంటే, పొగడండి. కాని ఈ విధంగా చెబితే, ఏ విధంగా ఫేస్ చేయబోతారనేది గుర్తు పెట్టుకోండి.

MR. SPEAKER : Please do not mention names and say that my name is mentioned. So, I should be given an opportunity. And again, their names will be mentioned and they say that they should be given chance and ultimately, it will lead to a different thing.

SRI AKBARUDDIN OWAISI : For a change, it has come this way and this way (indicating TDP and MIM). Otherwise, for hours, it used to go this way and that way (TDP and the Congress). Let it go Sir.

Speaker Sir, the Hon'ble Leader of the Opposition just mentioned that in the Resolution, 5% is not mentioned. He also said that MIM is again with the Congress, that they are playing a drama, they are playing a political game. Speaker Sir, he is a senior man. Who is playing games and dramas? He was trying to be the champion of OBCs. In the Resolution pertaining to OBCs., 27% is not mentioned. But he never remembered that. He never said about that. Here, he mentions about 5% reservation. He remembers only after we have reminded him. Sir, as far as MIM Party is concerned, we are for the secular party. We are for the secularism of this country.

The TDP has gone with the BJP and with the Modi Government. They also supported the massacre that has happened in his regime. Encounters of Azam and Aziz have taken place.

MR. SPEAKER : Please conclude Owaisi Sahab.

SRI AKBARUDDIN OWAISI : I am concluding Sir. We believe in playing the role of a healthy opposition. As far as any decision which is meant for the welfare and betterment of the State, we are here to support it. And when the decision is not in favour of the people of the State, we play the role of a healthy opposition also. Everybody who is watching the things knows as to the role being played by the MIM Party in this House. The MIM is playing a role expected from a healthy opposition and we will continue to play the role.

Speaker Sir, as far as the minorities are concerned, they are very much with us. They have taught the TDP a very good lesson. Not even a single MLA could get elected on a TDP ticket. This itself shows as to how much minorities support is there for the TDP. Now the Council Member elected is also from the discharged elements of MIM. They did not have any capable person in their own party to be made an MLC. They have to depend on the people who have been discharged from the MIM party. This is the state of affairs of the TDP. But it is not the case with us. All the minorities are with us.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు పెట్టిన రెండు రిజల్యూషన్సును ఒకటి ఓబిసిల కోటా మీద, రెండ వది ముస్లిం రిజర్వేషన్సు మీద సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. మొట్టమొదట అడ్జర్నుమెంటు మోషను వచ్చేక ముఖ్యమంత్రి గారిని నేను ఛాంబరులో కలిసి రిజల్యూషను పెట్టాలని చెప్పేక వారు వెంటనే మూవ్ చేస్తామన్నారు నాతో. చెప్పిన తర్వాత రిజల్యూషను పెట్టేక దానిని నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : రిజల్యూషను మీద మాట్లాడండి.

శ్రీ కొమిరెడ్డి రాములు : ముఖ్యమంత్రి గారు అప్పుడే పెడదామనుకున్నారు. దాదాపు అయిపోయింది నేను మాట్లాడే సమయానికి. దీనిని ప్రవేశ పెట్టినందుకు ధన్యవాదాలు. ఇప్పుడు లిమిటేషన్సు గురించి, డిస్కస్ చేయవచ్చా చేయకూడదా అని మాట్లాడుతున్నాము. వై. రామకృష్ణుడు గారు అప్పుడు స్పీకరుగా, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గా ఉన్నారు. పి. జనార్ధన రెడ్డి గారు అపోజిషన్ లీడరుగా ఉన్నారు. నా భార్య జోతక్క ఉన్నపుడు ఈ హౌసులో ఒక కమిటీ ప్రొసీడింగ్సు మీద స్టే తీసుకువస్తే ఒక రోజు పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అప్పుడు రాజేశ్వర రావు గారు ఉన్నారు, నేను లేను, జ్యోతక్క లేదు. ఆ రోజు జడ్జీలను క్రిటిసైజ్ చేసి, వారిచ్చిన జడ్జిమెంటును నల్లిఫై చేశారు ఈ హసులో. హైకోర్టుకు అధికారం లేదని చెప్పారు. స్వీపింగ్ రిమార్క్సు చేశారు. గాదె వెంకట రెడ్డి గారున్నారు. అప్పుడైతే అది మాట్లాడవచ్చా? ఇప్పుడు బిసిల రిజర్వేషన్ మీద మాట్లాడటం అన్యాయమా? తప్పకుండా మాట్లాడే అధికారం ఉంది. జడ్జీల మీద కామెంట్ చేసే అధికారం ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం వినండి. You are generalizing the matter. You are an advocate. That matter was totally different when compared to this. Kindly understand. Confine yourself to the Resolution please.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఏదైతే నిన్న ఇచ్చిన ఇంటెరిం ఆర్డరు ఉందో సుప్రీం కోర్టు మీద పార్లమెంటులో రెండు హౌసులూ జాయింట్ సెషన్‌లో కూర్చుని, లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో సంప్రదించి వెంటనే, once and for all , కాన్స్టిట్యూషనల్ ఎమెండ్ మెంట్ తీసుకు వచ్చి మళ్లీ ఈ విషయం మీద చర్చ కాకుండా, ఈ రిజర్వేషన్స్‌ను తయారుచేసి, కంటిన్యూ అయ్యేట్లు అలాగే ముస్లిం రిజర్వేషన్సు కంటిన్యూ అయేటట్లు చూడాలి. దీనిని గురించి ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి తో చెబుతామన్నారు. రేపు ఆల్‌పార్టీ డెలిగేషన్‌కు వెళ్లినపుడు వెంటనే దీనిని ఇంప్లిమెంట్ చేయాలని కోరాలి. తమిళనాడులో ఏ విధంగా రిజర్వేషన్సు పాస్ చేశారో అలాగే ముఖ్యమంత్రి గారు రిజల్యూషన్ తెచ్చినందుకు అభినందనలు.

ఇందాక నేను రోశయ్య గారి గురించి మాట్లాడింది విత్‌డ్రా చేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారి రిజల్యూషన్సుకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గత మూడు గంటలుగా సభను వాయిదా వేసి ఈ తీర్మానాలను డిస్కస్ చేస్తున్నాము. సుప్రీం కోర్టు నిన్న ఇచ్చిన తీర్పు మీద తీర్మానం పెట్టాలని అడిగితే ఎందుకు ఈ రోజు మరో తీర్మానం తెచ్చారో అర్థం కాలేదు. మాకు ఈ సభలో చెప్పుకున్నా, ప్రజలకు సంజాయిషీ చెప్పుకోవలసిన పరిస్థితి తప్పకుండా ఉంది. ఇంకో రిజర్వేషను తెచ్చినందుకు ఓబిసిలకు సంజాయిషీ చెప్పుకోవలసిన పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే ఇందులో పెట్టిన తీర్మానం సుప్రీం కోర్టు జడ్జిమెంటు గురించి మాట్లాడరు. 2007కి సంబంధించిన విద్యా సంవత్సరం నష్టపోకుండా మాట్లాడరు. ఏడ్చేవాడి కళ్లను తుడిచినట్లు ముస్లిం రిజర్వేషను బిల్లు తెచ్చి, జోడించి, ఓబిసిల సెంటిమెంటును ప్రభుత్వం హర్టు చేసిందని మనవి చేస్తున్నాను. అదే విధ ంగా ఓబిసి విద్యార్థులను ఈ ప్రభుత్వం మామూలు రిజర్వేషన్సు తీసుకు వచ్చి హర్టు చేశారని తెలియజేస్తున్నాను.

ఒక విషయం గతంలో కూడా చెప్పాను. ఈ యొక్క సభలో మొట్టమొదటిసారిగా ముస్లిం రిజర్వేషన్సును తెచ్చామని చెప్పారు. ప్రభుత్వానికి ముస్లిమ్స్ మీద ప్రేమ లేదు. కేవలం ముస్లిం ఓట్ల కోసమే ఈ రిజర్వేషను తీసుకు వస్తున్నారని చెప్పాను. కాని ఆ రోజు బలవంతంగా నన్ను సస్పెండు చేసి బయటకు పంపించారు. కాని ఈ రోజు నేను ఏదైతే చెప్పానో అదే జరిగింది. చివరకు కేంద్ర ప్రభుత్వం కూడా నేను ఏదైతే చెప్పానో అదే అఫెడవిట్‌లో ఇచ్చారు. మతపరమైన రిజర్వేషన్సును సమర్థించడం లేదని చెప్పారు.
మ. 130

సుప్రీంకోర్టులో యిదే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఒక రకమైన అఫిడవిట్ యిచ్చి , యిక్కడ రిజర్వేషన్స్ తీసుకువస్తామని చెప్పడం ఏమిటి? ఎవరిని మోసం చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు యిందాక మాట్లాడుతూ మా ప్రభుత్వం అప్పర్ క్యాస్ట్ పార్టీది అన్నారు, వారు అన్నారు సర్. వారు మాది అప్పర్ క్యాస్ట్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రిది ఏ క్యాస్ట్? అప్పర్ క్యాస్టా, లోయర్ క్యాస్టా? విజయభాస్కర రెడ్డి గారిది ఏ క్యాస్ట్ ? భవనం వెంకట్రాం గారిది ఏ క్యాస్ట్? జలగం వెంగళరావు గారిది, మర్రి చెన్నారెడ్డి గారిది, పివి నరసింహారావు గారిది ఏ క్యాస్ట్? కాసు బ్రహ్మానందరెడ్డిది, దేశ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూది ఏ క్యాస్ట్? ఇందిరాగాంధీ గారిది, రాజీవ్ గాంధీ గారిది ఏ క్యాస్ట్? పివి నరసింహారావు గారిది, మన్మోహన్ సింగ్ గారిది ఏ క్యాస్ట్ ? మమ్ములను అప్పర్ క్యాస్ట్ పార్టీ అంటారా? మీరు ఎంతమంది బిసి ముఖ్యమంత్రులను, బిసి ప్రధానమంత్రులను చేశారు? ఏ పార్టీ పైన కూడా అద్దాలమేడలో కూర్చుని పైకి రాళ్లు వేయవద్దు.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డి గారూ, రిజొల్యూషన్‌పై మాట్లాడండి. Now, the House is going in a totally different way. That is enough. You cannot convert that into a general thing. Where are we heading? After all precautions I have allowed it. Again, we are taking it in a different way. I am sorry. That is enough. Kishen Reddy garu, leave it there. On the main Resolution if you have anything to say you say.

( ఇంటరప్షన్స్ )

శ్రీ జి. కిషన్ రెడ్డి: నేను ఒబిసి రిజర్వేషన్ గురించి మాట్లాడుతూ వుంటే ......

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మీరు రిఫరెన్స్ యిచ్చారు. ముఖ్యమంత్రి చేసిన కామెంట్ వినిపించారు. లీవ్ ఇట్ దేర్.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నేను అప్పుడు కూడా ఒబిసి రిజర్వేషన్ గురించి మాట్లాడాను. నేను మొదటి నుండి ఫండమెంటల్‌గా ఒకటే చెబుతున్నాను. నేను మతపరమైన రిజర్వేషన్స్‌ను వ్యతిరేకిస్తున్నాను. ఈయొక్క సెక్యులర్ దేశంలో మతపరమైన రిజర్వేషన్స్ వుండడాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. దానికి కట్టుబడి వున్నాను. ప్రధానంగా ....

( శ్రీ పి. శశిధర్ రెడ్డి నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, ఆ రన్నింగ్ కామెంటరీ ఆపమనండి సర్.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారిని కంప్లీట్ చేయనీయండి. Sashidhar Reddy garu, that is not proper. Please sit down.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్): ఆర్థికంగా వెనుకబడిన వారికి యివ్వండి అని చెప్పాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: బిసిలలో వెనుకబడిన వర్గాలను తీసుకొని, ఈరోజు బిసిలలో ముస్లిమ్స్‌ను కలపడంతో , ముస్లిం రిజర్వేషన్స్ బిసిలకు వర్తింపజేయడం వల్ల వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతోంది. ఈరోజు బిసిలకు సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వస్తే ముస్లింలకు సంబంధించి మత తీర్మానం ఈ చట్టసభలో తేవడం సమంజసం కాదు. ఈ తీర్మానం కారణంగా బిసిలకు అన్యాయం జరుగుతోంది. ఈ సందర్భంగా రెండు తీర్మానాలలో ఒక దాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. నేను లిఖితపూర్వకమైన ఎమెండ్‌మెంట్ కూడా యిచ్చాను. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2007 సంవత్సరపు ఎడ్యుకేషన్‌ను యిప్పుడు నష్టపోకుండా చూడవలసిందిగా , ఈ తీర్మానంలోదాన్ని జొప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ షబీర్ ఆలీ: అధ్యక్షా, ఇప్పుడు ఒబిసి రిజర్వేషన్స్, ముస్లిం రిజర్వేషన్స్ మీద ముఖ్యమంత్రిగారు పెట్టిన రిజొల్యూషన్‌ను మేము సపోర్ట్ చేస్తున్నాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ 5 శాతం ముస్లిం రిజర్వేషన్స్ విషయంలో ' గతంలో పెట్టారు, కానీ రాజకీయంగా పెట్టారు. కేంద్రప్రభుత్వం మీ అఫిడవిట్‌ను సుప్రీంకోర్టులో పెట్టారు' అని చెప్పారు. గౌరవ ప్రతిపక్షనాయకునికి తెలియజేసేది ఏమంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ముస్లింలకు మతపరంగా కాదు, ఎకనమికల్లీ, సోషల్లీ , ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వార్డ్‌గా వున్నారు కాబట్టి వారికి రిజర్వేషన్స్ యిస్తాము అని చెప్పాము. మతపరంగా అని మేము చెప్పలేదు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన రెండు మాసాల్లో రిజర్వేషన్ యిచ్చాము. సుప్రీంకోర్టు అఫిడవిట్‌లో మతపరంగా రిజర్వేషన్ లేదని అన్నారు. మేము ఎక్కడ కూడా చెప్పలేదు. ముస్లిమ్స్ యాజ్ ఎ రిలిజియన్ అని చెప్పలేదు. ముస్లిమ్స్ వెనుకబడిన వర్గం కాబట్టి రిజర్వేషన్ కల్పించాము తప్ప మతపరంగా కాదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఆయన –చంద్రబాబు నాయుడు గారు – తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అధికారంలో వున్నారు. జస్టిస్ పుట్టుస్వామి కమిషన్‌కు డేట్ మీద డేట్

యిచ్చారు. ఉర్దూ మే తోఫా బోల్తే. వారు ముఖ్యమంత్రిగా జస్టిస్ పుట్టుస్వామి కమిషన్‌కు తొమ్మిదిసార్లు ఎక్స్‌టెన్షన్ యిచ్చారు. తోఫా పే తోఫా దియా. కానీ రిజల్ట్ జీరో. కానీ గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అధికారానికి వచ్చిన రెండు మాసాల్లో యిచ్చారు. ఇది మతపరంగా కాదు, ఎకనమికల్లీ, సోషల్లీ , ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వార్డ్‌గా వున్నందున రిజర్వేషన్ కల్పించారు. కేంద్రప్రభుత్వ చట్టంలో వున్న ప్రకారం మతపరంగా మేము రిజర్వేషన్ యివ్వలేదు. వారు వెనుకబడివున్నందున రిజర్వేషన్ కల్పించాము. సచార్ కమిటీ నివేదిక కూడా యిదే విషయం చెప్పడం జరిగింది. భారతదేశంలో ముస్లిం కమ్యూనిటీ అన్ని రకాలుగా వెనుకబడి వుంది. వారిని అప్‌లిఫ్ట్ చేసే బాధ్యత కేంద్రప్రభుత్వం మీద, రాష్ట్ర ప్రభుత్వాల మీద వుంది. దాన్ని గ్రహించారు కాబట్టే ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ఈ రెండు తీర్మానాలు పెట్టినందుకు నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

MR. SPEAKER: You are asking them to withdraw the amendments?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వుంది, కేంద్రంలో యుపిఎలో కూడా కాంగ్రెస్ పార్టీ వుంది. ఇక్కడి మైనారిటీస్‌కు రిజర్వేషన్స్ కావాలని రిజొల్యూషన్ పెట్టారు. మేము కూడా ఆరోజు చెప్పాము , రిజర్వేషన్స్‌పై చర్చించవలసిందిగా కోరాము. అసెంబ్లీలో చర్చ వస్తూ వుంది కాబట్టి , చర్చకు సమాధానం చెప్పవలసి వుంటుంది కాబట్టి ఆరోజు తొందరపాటుగా చేశారు. మళ్లీ హౌస్‌లో తెచ్చినప్పుడు ఆల్ పార్టీస్‌ను పిలవండని చెప్పాము. ఆరోజు మీరు ముందుకు రాలేదు. మేము మూడు శాతం రిజర్వేషన్ పెట్టాలని అనుకున్నాము. మీరు ఐదు శాతం అంటే మేము అభినందించాము. ఐదు శాతం రిజర్వేషన్స్ విషయంలో యిదే హౌస్‌లో మేము అభినందిస్తే , యిప్పటికి మూడేళ్లయినా రిజర్వేషన్ అమలుకాలేదు. అందుకు మీరు ఏమాత్రం సిగ్గుపడలేదు. మీరు పాస్ చేస్తే మీ పార్టీ ఢిల్లీలో సాధ్యం కాదని చెప్పినా మీరు బాధపడే పరిస్థితిలో లేరు. యుపిఎ గవర్నమెంట్‌లో యిది సాధ్యం కాదు. రిలీజియస్ రిజర్వేషన్స్ పెట్టినందున సాధ్యం కాదని అఫిడవిట్ ఫైల్ చేశారు. మీ పార్టీని అక్కడ విత్‌డ్రా చేసుకోమనండి. రేపు పార్లమెంట్ సమావేశం పెట్టండని అంటున్నాము. ఒబిసి రిజర్వేషన్‌లో కూడా పార్లమెంట్‌లో డిస్కస్ చేసి కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ తెమ్మనండి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా మైనారిటీ సోదరులు చాలా వెనుకబడి వున్నారు. వారిని తప్పకుండా ఆదుకోవలసిన అవసరం వుంది. వారికి ఐదు శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ఒవైసి గారు కనీసం సుప్రీంకోర్టులోని అఫిడవిట్‌ను విత్‌డ్రా చేసుకోండి అని కూడా చెప్పలేకపోతే ఏమి మనిషో అర్థం కావడం లేదు. పార్లమెంట్‌లో కూడా ఒబిసిలను గురించి మాట్లాడండి. పార్లమెంట్‌లో పెట్టి, రాజ్యాంగ సవరణ తెచ్చి అయినా మైనారిటీ రిజర్వేషన్ యివ్వాలి. దానికి వారు సిద్ధంగా వున్నారా? దానికి ప్రభుత్వం ఏమి అంటుంది? ఒబిసి, మైనారిటీల విషయం ప్రభుత్వం చెప్పాలి. అంతేకాదు, ఈతీర్మానానికి ఓటింగ్ పెట్టండి అధ్యక్షా.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఈ రిజొల్యూషన్ గురించి చాలావరకు చర్చించారు. మనకున్న లిమిటేషన్స్‌ను బట్టి not to tread on the interim judgement of the Supreme Court. జాగ్రత్తగా రిజొల్యూషన్ చేయవలసి వున్నది. Spirit of the Resolution లో ఏమాత్రం తేడా లేదు. సభ్యుల భావాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

మ.1.40

మనం అన్ని పార్టీల వారమూ ఎటుతిరిగి, రేపు సాయంత్రం ఢిల్లీలో ప్రధాన మంత్రి గారిని కలుసుకుంటాము కాబట్టి పార్లమెంటును సమన్ చేసి చర్చించడమా లేకపోతే తగు విధంగా మళ్లీ రాజ్యాంగ సవరణ చేయడమా అనే విషయం ఆలోచించి మళ్లీ నెక్స్ట్ అకడమిక్ ఇయర్‌కు తప్పకుండా వర్తించేటట్లు ఒక చట్టాన్ని తీసుకొచ్చే విషయంలో ప్రధాన మంత్రి గారికి గట్టిగా మనందరి అభిప్రాయాలూ చెబుదాము.

2004 వ సంవత్సరంలో యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. యు.పి.ఎ. ప్రభుత్వం నుంచి ఇంత ధైర్యంగా ఇంత మంచి ఇనీషియేటివ్ తీసుకున్నందుకు ప్రధాన మంత్రి గారిని, యు.పి.ఎ. ప్రభుత్వాన్ని అభినందించే కార్యక్రమాన్ని రేపు చేద్దాము. వారికి అన్ని రకాలుగా మోరల్ సపోర్ట్‌ను ఇచ్చి, మేమందరమూ మీ వెనుకనే వుంటాము, మా అందరి సపోర్టు మీకు వుందని గట్టిగా చెబుదాము. I would request all the delegations which will be meeting the Prime Minister tomorrow to follow this line. దానితోపాటుగా మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో తప్పనిసరిగా ఈ రిజల్యూషన్ గురించి కూడా ప్రధాన మంత్రి గారికి చెబుదాము.

గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పారు, కేంద్ర ప్రభుత్వం ఒక అఫిడవిట్‌ను మైనారిటీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వేసిందని చెప్పారు. మీ ఆలోచనా విధానానికీ కేంద్ర ప్రభుత్వ ఆలోచన పూర్తిగా విరద్ధంగా వుందనే పద్ధతిలో వారు చెప్పారు, దాని మీద మా షబ్బీర్ ఆలీ గారు క్లారిఫికేషన్ కూడా ఇచ్చారు. ఈ రాష్ట్రంలో మనం చేసిన చట్టంలో కూడా ముస్లిమ్ మైనారిటీలకు, వారు ముస్లిమ్‌లు కాబట్టి రెలిజియస్ రిజర్వేషన్లు ఇవ్వమని ఎక్కడా చెప్పలేదు. వారికి సంబంధించిన సోషల్ బాక్‌వర్డ్‌నెస్, ఎడ్యుకేషనల్ బాక్‌వర్డ్‌నెస్‌ను కన్‌సిడరేషన్‌లోకి తీసుకుని రిజర్వేషన్లు ఇచ్చే కార్యక్రమాలు చేసాము. ఆ విధంగా మేము ఇచ్చిన రిజర్వేషన్లు ఒక సంవత్సరం అమలు జరిగాయి కూడా. సుమారు 200 మంది మెడిసిన్ చదువుతున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ రాష్ట్రంలో ఎన్నికల కంటె ముందర చెప్పిన మాటను నిలబెట్టుకున్నది, రిజర్వేష్లను ఇచ్చింది కాబట్టే ఈ రోజు సుమారుగా 200 మంది ముస్లిమ్ మైనారిటీలకు చెందిన విద్యార్థులు మెడికల్ కాలేజీలలోనూ, డెంటల్ కాలేజీలలోనూ చదువుతున్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలలో సుమారుగా 3000 మంది చదువుతున్నారు. దురదృష్టవశాత్తు భారతీయ జనతాపార్టీకి చెందిన కొంతమంది ఆ రిజర్వేషన్లను అమలు చేయకూడదని కోర్టుల ద్వారా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తే కొంత ఆగింది. దీని మీద సంపూర్ణమైన కమిట్‌మెంట్ మాకుందని రీ-ఇటరేట్ చేసి, ప్రధాన మంత్రి గారికి మళ్లీ చెప్పి, వీలైతే భారత దేశమంతా ఇటువంటి కార్యక్రమం అమలు చేయమని కోరదాము. గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారు, ఆయనగారు అధికారంలో వున్నపుడు 3 శాతం రిజర్వేషన్లను ముస్లిమ్ మైనారిటీలకు ఇద్దామని అనుకున్నారట. కాని ఇవ్వలేకపోయారు. మరి ఎందుకు ఇవ్వలేకపోయారో అర్థం కాలే దు. బహుశ తక్కువ రోజులు వున్నారు కాబట్టేమో.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఆయన అన్నీ అట్లాగే అనుకుంటాడు. ఆయన 9 సంవత్సరాలు అధికారంలో వున్నపుడు రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇద్దామని అనుకున్నాడట, ఇవ్వలేకపోయాడట. రైతాంగానికి కరెంట్ ఇచ్చే విషయంలోనూ అట్లాగే మాట్లాడతాడు. మరి ఎందుకు ఇవ్వలేకపోయారో తెలియదు. ముస్లిమ్ మైనారిటీలకు ఇద్దామని అనుకున్నానని ఇప్పుడే, మన ముందరే చెప్పారు. మరి 9 సంవత్సరాలు అధికారంలో వుండి ఎందుకు ఇవ్వలేకపోయారు ? ఈ విధమైన పొలిటికల్ డిస్కషన్స్‌లోకి పోవలసిన అవసరం లేదు. నేను మనవి చేసేది, రేపు ఎటు తిరిగీ అందరం ఢిల్లీకి వెళుతున్నాము కాబట్టి అన్ని విషయాలనూ ప్రధాన మంత్రి గారికి చెబుదాము.

ఈ రిజల్యూషన్ మరీ స్ట్రాంగ్ వర్డెడ్‌గా లేకుండా వుండడానికి కారణం, We never wanted to tread on the Supreme Court Judgement even in the remotest way. కాబట్టి కొంచం జాగ్రత్తగా పెట్టాల్సి వచ్చింది. కాబట్టి దానిని దృష్టిలో వుంచుకుని, I request all the political parties who are present in the State and all the Members to unanimously pass the Resolution.

(Interruptions)

MR. SPEAKER: You can please pass on the amendment to me. You please pass on the amendment to me.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీకు పంపే ముందు నేను చదవాలి కదా. నేను చదివి మీకు పంపిస్తాను.

Sir, I beg to move:

"That this House unanimously resolves to request the Government of India ..

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అమెండ్‌మెంట్ పెడుతున్నారా ?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అవునండీ, అమెండ్‌మెంటే చదువుతున్నాను. సర్, మీరు పర్మిషన్ ఇచ్చారు కాబట్టి నేను మూవ్ చేస్తున్నాను. వారు మధ్యలో ఏదో మాట్లాడతారు, ఎక్కడకి పోతున్నారో అర్థం కావడం లేదు. అడుగడుగునా అడ్డం పడుతున్నారు.

Sir, I beg to move:

"That this House unanimously resolves to request the Government of India to summon the Parliament to debate and take appropriate action to protect the Rule of Reservation for OBCs in Higher Educational Institutions of Government of India in order to resolve the issue of OBCs Reservation in view of the recent interim order of the Supreme Court."

ఇది ఒకటి. ఇది నేను మీకు పంపిస్తున్నాను. ఇక రెండో రిజల్యూషన్ బాక్‌వర్డ్ ముస్లిమ్స్‌కు సంబంధించింది.

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

సర్, మీరు ఒకసారి వారికి రూల్స్ చెప్పండి.

Sir, I beg to move:

"That this House resolves to request the Government of India to withdraw the affidavit before the Supreme Court in a case relating to 5% reservation for Muslims and further request Government of India to file a new affidavit supporting 5% reservation for Muslims regarding which this House passed the law."

ఈ రెండు తీర్మానాలూ పెట్టమని మేము అమెండ్‌మెంట్ పెడుతున్నాము. సర్, మీరు ఓటింగ్ పెట్టండి, ఎవరు దేనికి ఎక్కువ ఓట్లు వేసినా మాకు అభ్యంతరం లేదు, ఆ ప్రకారంగా పోదాము.

MR. SPEAKER: At the outset itself, I made it very clear. My appeal to the Hon'ble Members of the august House was that the matter being sensitive in nature and going by the mood of the House, going by the spirit of the House and going by the limitations this House has and keeping all these factors in view I said that we will draft a resolution which will not defeat the spirit of the House and the mood of the House and at the same time, it does not transgress into other domains .ఈ విధమైన రిజల్యూషన్‌ను మూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో చెప్పాను. It is not a question of the House. The mood of the House is very clear. The mood of the House was unanimous in so far as reservation aspect was concerned. Since there were certain limitations and keeping the limitations in view the entire House left the matter to the Chair. Keeping that in view I have requested the Government and also told the Government to move a resolution which does not transgress into other domains. Going by the spirit of it …

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

But, nevertheless, you insisted.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను ఈ క్రింది సవరణను చేస్తున్నాను:

" ఒ.బిసి రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానంలో ఈ క్రింది పేరాను చేర్చాల్సిందిగా మనవి చేయుచున్నాను"

" ఒ.బి.సి రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ విద్యా సంవత్సరము నష్టపోకుండా అవసరమైతే పార్లమెంట్‌లో చట్టం చేసి అయినా రిజర్వేషను అమలు చేయాలి"

MR. SPEAKER: Motion moved. The question is:

" ఒ.బిసి రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానంలో ఈ క్రింది పేరాను చేర్చాల్సిందిగా మనవి చేయుచున్నాను"

" ఒ.బి.సి రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ విద్యా సంవత్సరము నష్టపోకుండా అవసరమైతే పార్లమెంట్‌లో చట్టం చేసి అయినా రిజర్వేషను అమలు చేయాలి"

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER: The question is:

"That this House unanimously resolves to request the Government of India to summon the Parliament to debate and take appropriate action to protect the Rule of Reservation for OBCs in Higher Educational Institutions of Government of India in order to resolve the issue of OBCs Reservation in view of the recent interim order of the Supreme Court."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER: The question is:

"That this House resolves to request the Government of India to withdraw the affidavit before the Supreme Court in a case relating to 5% reservation for Muslims and further request Government of India to file a new affidavit supporting 5% reservation for Muslims regarding which this House passed the law."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER: The question is:

"That this House unanimously resolves to support the initiatives taken by the Government of India in respect of Reservation for the other Backward Classes and also resolves to request the Government of India to take all steps necessary for its expeditious resolution.

(Pause)

The motion was carried and the Resolution was adopted.

MR. SPEAKER: The question is:

"That this House resolves to request the Government of India to take all appropriate measures for reservations to the Socially and Educationally Backward Muslims."

(Pause)

The motion was carried and the Resolution was adopted.

ను.1.50

# వివరణ

## పసుపు రైతులకు గిట్టుబాటు ధరను గురించి

re: Remunerative Prices to Turmeric Farmers.

SRI BOTCHA SATYANARAYANA: Farmers produce turmeric mainly in the Districts of Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Guntur and Kadapa in the State. Nizamabad, Duggirala and Kadapa are important markets. The traders purchase turmeric and again sell it at Sanghli market in Maharashtra. The Marketing Department collects daily market prices of turmeric from various markets including National level markets makes comparative analysis of prices. Turmeric is not included in the list of commodities notified for MSP by Government of India. It is a fact that the prices of turmeric are decreased compared to the previous year. It is learnt that the main reason for decrease of price is due to decrease in exports to other countries. It is a fact that due to decrease in prices, the income of farmers is decreased to some extent. At present, the prevailing market rates range between Rs. 1,800/- and Rs. 2,500/- per quintal depending upon the quality of turmeric. During this season, the rates were decreased from Rs. 300/- to Rs. 400/- per quintal when compared to the previous year.

As the Nizamabad turmeric farmers have made a plea that the rate of turmeric in the neighbouring State of Maharashtra specially in Sanghli market are higher about four or five hundred rupees, the representatives of farmers and officials and non-officials of the Department headed by the District Collector, Nizamabad have made a study tour to Sanghli market twice to study the market situation in Sanghli market. They have observed that the Sanghli variety turmeric is qualitatively superior to the turmeric produced in Nizamabad. The farmers have also understood that farmers of Nizamabad turmeric are getting about Rs. 100/- extra to the Nizamabad turmeric sold in Sanghli market. They have also observed that after inclusion of transport charges there is no much variation in the rates between the rate paid at Sanghli and Nanded and in Nizamabad market.

In view of the above and in the interest of turmeric farmers and to avoid further fall in prices in turmeric trade and to create more competitiveness; AP Markfed was directed to make turmeric purchases at market prices. Accordingly, AP Markfed has commenced its purchases from 21.03.2007 onwards at Nizamabad.

Further, Agricultural Market Committees have given wide publicity for the benefit of farmers to sell their turmeric after boiling and drying up the turmeric for good quality in order to get remunerative price. The District Collector has also taken steps to review the turmeric transactions in quality and weighments in the presence of the representatives of farmers and traders to get fair deal to farmers.

Further, NAFED has been requested to take up turmeric purchases. Therefore, Government has taken all measures to protect the interest of turmeric farmers.

## ప్రభుత్వ బిల్లు

## 2007, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

(2007/ఎల్.ఎ.బిల్లు నెం.8 ) (ఆమోదించబడినది)

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2007."

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకొని, "స్పీకర్‌గారూ మా హక్కులను కాపాడండి "అని నినాదాలు చేయసాగారు )

Mr.Speaker: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2007."

(Pause)

The motion was adopted and the bill was introduced.

(Repeated disturbances from Telugu Desham party Members who were standing at the podium)

మిస్టర్ స్పీకర్: ఈ బిల్లు పాస్ కాకపోతే ఎలా? ప్రజలను కాపాడాలి. బిల్లు పాస్ కావాలి.

(The Minister for Finance and Legislative affairs moved the bill amidst disturbances)

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Apppropriation (No.2) Bill, 2007."

Mr.Speaker: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2007."

(Pause)

The motion was adopted and the bill was introduced.

Mr.Speaker: Once again I am requesting the Members to resume their seats

(Interruptions continued)

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2007 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2007 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER: The question is:

"That Clause 3, Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2007 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## THE ANDHRA PRADESH APPROPRIATION (NO.2) BILL, 2007

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 2007 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER: The question is:

"That Clause 3, Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI. K. ROSAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 2007 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 2007 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR. SPEAKER: The Statistics for the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly are placed on the Table of the House.

## 12వ శాసనసభ 9వ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | |
|---|---|
| 1. No. of days for which the Assembly sat | -- 30 |
| 2. No. of hours for which the Assembly worked | -- 124 Hrs. & 47 Minutes |
| 3. No. of Starred Questions answered orally | -- 170 |
| 4. No. of answers to Un-Starred Questions included in the lists and circulated to Members (Printed List) | -- 120 |
| 5. No. of Short Notice Questions answered | -- 10 |
| 6. No. of Supplementaries answered | -- 292 |
| 7. No. of answers to Un-Starred Questions placed on the Table of the House on 30.3.2007 | -- 35 |
| 8. No. of answers to Starred Questions placed on the Table of the House on 30.3.2007 | --167 |
| 9. No. of answers to SNQs placed on the Table of the House on 30.3.2007 | -- 56 |
| 10. No. of Notices under Rule 304 admitted and statements made by the Ministers | -- 6 |
| 11. No. of Notices under Rule 74 admitted and statements made by the Ministers | -- 10 |
| 12. No. of Speeches made by the Members | -- 141 |
| 13. No. of Statements made by the Ministers | -- 36 |
| 14. No. of Bills introduced | -- 9 |
| 15. No. of Bills passed | -- 8 |
| 16. No. of Committee Reports presented | -- 6 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 30.03.2007

| | |
|---|---|
| 1. Indian National Congress | --186 |
| 2. Telugu Desam Party | -- 45 |
| 3. Telangana Rastra Samithi | -- 26 |
| 4. Communist Party of India (Marxists) | -- 9 |
| 5. Communist Party of India | -- 6 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | -- 5 |
| 7. Bharatiya Janatha Party | -- 2 |
| 8. Janatha Party | -- 2 |
| 9. Bahujan Samaj Party | -- 1 |
| 10. Samajwadi Party | -- 1 |
| 11. Independents | -- 11 |
| 12. Nominated | -- 1 |
| | ----------- |
| Total: | -- 295 |

MR. SPEAKER: With the consent of the House I adjourn the House Sine Die.

(The House then adjourned at 1.54 P.M Sine Die.)